ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 10, నవంబర్ 2022 16 పేజీలు



# కొత్త ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, చేర్పులు, మార్పులపై ప్రత్యేక డ్రైవ్

-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

16లో...

# ఆసుపత్రులపై.. ఐటీ

**వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 9 ప్రభాతవార్త:** అక్రమ ఆస్తులపై ఆదాయ పన్నుశాఖ రెక్కీ నిర్వహిం చింది. బ్లాక్ మనీ ఉందన్న సమాచారాన్ని పురస్కరించుకొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల్లో సరైన లెక్కలు చూపని కారణంగా ఐటీశాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. బిలీఫ్ హాస్పిటల్‌పై కేంద్ర నిఘా వర్గాలు దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్వహణ, దానికి వస్తున్న ఆదాయాన్ని సరిగా చూపడం లేదని అభియోగాలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఈ దాడులు జరిగినట్లు సమాచారం. ఇన్‌కం ట్యాక్స్ చెల్లింపుల్లో సరైన లెక్కలు చూపనందు వల్లే ఆసుపత్రిపై దాడి కొనసాగిందని ప్రచారం జరుగుతుంది. హైదరాబాద్ నుంచి విచ్చేసిన ఐటి, ఈడీ శాఖలకు సంబంధించిన సుమారు 20 మందికి పైగా మూడు బృందాలుగా ఏర్పడి ఈ దాడులు పరంపరం కొనసాగించారు. రోహిత్ టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్, శ్రీరాం కిడ్నీ సెంటర్‌పై కూడా ఏకకాలంలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు.

- ఖమ్మంలో ఐటీ శాఖ మెరుపు దాడులు
- బిలీఫ్, శ్రీరాం, రోహిత్ ఆసుపత్రుల్లో సోదాలు
- కీలక డాక్యుమెంట్లు స్వాధీనం
- మునుగోడుకు ఇక్కడి నుండే నగదు తరలినట్లు అనుమానాలు

2 లో..



బిలీఫ్ ఆసుపత్రి వెనుకవైపు నుండి పత్రాల తరలింపు







- కనీసం బాధితుల సమాచారం కూడా లేదు
- రక్త నిధి కేంద్రాల ఊసెత్తని వైద్యశాఖ
- బాధితులకు అండగా స్వచ్ఛంద సంస్థలు

2 లో..

# తలసేమియా వ్యాధిగ్రస్తుల పట్ల పట్టింపేది?

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖలో అరుదైన తలసేమియా, సికెల్ సెల్ అనిమియా వ్యాధిగ్రస్తులకు సంబంధించిన కనీస సమాచారం కూడా అందుబాటులో లేదు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మందిని కబళిస్తున్న ఈ అరుదైన వ్యాధి అత్యంత ప్రమాదకరంగా పరిణ మిస్తుంది. దీనికితోడు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం బాధితులకు అందడం లేదు. అసలు ఈ వ్యాధి బారిన పడి ఎంత మంది ఇబ్బంది పడుతున్నారో కూడా వైద్యశాఖ వద్ద సరైన సమాచారం లేదు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన గంగాధర్ కిషోర్ కుమార్ అనే యువకుడు డిపార్ట్‌మెంట్ ఆఫన హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియేట్ వారికి సమాచార హక్కు చట్టం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తలసేమియా బాధితుల సంఖ్య, ఈ వ్యాధి బారిన పడ్డ బాధితుల కోసం ఏర్పాటు చేసిన నిధులు, ప్రైవేట్ రక్తనిధి కేంద్రాల, రక్తమార్పిడి, అందుకు అయ్యే ఖర్చులు వివరాలు జిల్లాల వారీగా కావాలని దరకాస్తు చేశాడు. అయితే వైద్యశాఖ ఈ ధరఖాస్తుకు సమాచారం ఇవ్వకుండా తెలంగాణలోని అన్ని జిల్లాల



8లో...

## 'ఆసరా'..ఆలస్యం !

- సకాలంలో అందని పింఛన్
- వృద్ధులు దివ్యాంగుల అవస్థలు
- ప్రతి నెలా ఇదే పరిస్థితి
- నిధుల విడుదలలో తీవ్ర జాప్యం
- నిరీక్షణలో లబ్దిదారులు
- పట్టించుకోని సంబంధితశాఖ అధికారులు



2లో...

- తమకే తెలియని భూములపై అటవీ శాఖ కర్ర పెత్తనం...
- వీధి బతుకులపై విధి ఆట

## ఆటోనగర్ స్థలంపై అటవీ శాఖ దాష్టీకం

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త,

వారి జీవనం నిరంతరం దిన దిన గండం. 24 గంటలు ఎదురు చూపుల్లో జేబులోకి నాలుగు డబ్బులు వస్తే చాలు అనుకునే చాలీ చాలని జీవితాలు. వారితోనే విధి వింత నాటకం ఆడుతుంది. కష్టం తీరుతుందనుకున్న ప్రతి సారీ వారి జీవితాలతో అటవీ శాఖ ఆడుతున్న భూ నాటకం బతుకులు బజారుకీడుస్తుంది. నిన్నటి వరకు



16లో...

## న్యాయసేవల విస్తృత ప్రచారానికే న్యాయ సేవల ప్రదర్శన

-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు



8లో...

## జిల్లాలో మొత్తం 8,98,409 మంది ఓటర్లు

ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటించిన కలెక్టర్ అనుదీప్

## ఆసుపత్రులపై 'ఐ'టీ

ఈ మూడు ఆసుపత్రులకు చెందిన యజమానులు ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, ఇతర చుట్ట పక్కల్లో లెక్కలకు అందని ఆస్తులు కొన్నారని అభియోగాలు ఐటీశాఖ అధికారుల దృష్టిలో ఉండటంతో దాడులు జరిగాయి. ఈ శాఖ అధికారుల బృందం వివరాల సేకరణలో భాగంగా నిఘా సంస్థల అధికారులు సైతం బీలీఫ్, శ్రీరాం కిడ్నీ, రోహిత్ హాస్పిటల్స్‌పై ఐటీ దాడులకు కారణమని తెలుస్తోంది. ఖమ్మం నగరంలో ఆదాయపన్నుల శాఖ ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించి కలకలం సృష్టించారు. బుధవారం వైరారోడ్డులోని బీలీఫ్ ఆసుపత్రిలో ముందుగా ఐటి అధికారులు తనిఖీలు నిర్వహించడానికి వస్తున్నారన్న సమచారం తెలుసుకున్న ఆసుపత్రి యాజమాన్యం కీలకమైన పత్రాలు, డాక్యుమెంట్లను తరలించడనికి ప్రయత్నించారు. ఈ ఆసుపత్రికి సంబంధించిన అత్యంత కీలకపత్రాలు వివిధ ప్రాంతాల్లో భద్రపరిచినట్లు ఆసుపత్రి యాజమాన్యం తీరుపై ఐటీశాఖ తీరుపై అనువణువునా సోదాలు చేశారు. బీలీఫ్ ఆసుపత్రిని టార్గెట్ చేస్తూ ఐటీ అధికారులు తనిఖీ సమయంలో యాజమాన్యం, సిబ్బంది వ్యవహరించిన వ్యవహార శైలిపై ఆ శాఖ అధికారులు తీవ్రంగా మండిపడ్డారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం లేకుండా వచ్చిన అధికారులు ఏకంగా ఆసుపత్రి ముఖ ద్వారం నుండి వెళ్లేందుకు ప్రయత్నించిన క్రమంలో సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. తీరా ఐటీ అధికారులు వారిని పక్కకు నెట్టివేసి ఆసుపత్రి లోపలికి వెళ్లి తనిఖీలు నిర్వహిస్తుండగా యాజమాన్యం అప్రమత్తమై పక్కనే ఉన్నటువంటి కీలకపత్రాలను బయటకు తీసి వెనుకవైపు వీధిలో పడేశారు. దీనిని గమనించిన అధికారులు వారి సిబ్బందితో అట్టి పత్రాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించగా ఆసుపత్రి సిబ్బంది ద్విచక్ర వాహనంపై తీసుకొని పరారయ్యారు. నగరంలో ఐటీ దాడులు జరిగినంతసేపు ఆసుపత్రులు నిర్వహిస్తున్న నిర్వాహకుల గుండెల్లో సైతం వణుకు పుట్టింది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఐటీ దాడుల్లో భాగంగా శ్రీరాం కిడ్నీ ఆసుపత్రిలోకి అధికారులు చొచ్చుకొని వెళ్లి తనిఖీలు చేశారు. ఈ ఆసుపత్రిలో కూడా కీలకమైన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకొని ఆ శాఖ అధికారులు తీవ్రంగా ప్రయత్నించారు. వైరా రోడ్డులోని రోహిత్ టెస్ట్ ట్యూబ్ బేబీ ఆసుపత్రిని కూడా ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులు అక్కడి నిర్వాహకులను, సిబ్బందిని డాక్యుమెంట్లు ఎక్కడ ఉన్నాయని ఆరా తీసిన క్రమంలో బయటకు పరుగులు తీయటానికి ప్రయత్నించారు. ఖమ్మం నగరంలో రోజంతా జరిగిన సోదాలు, తనిఖీలు, రెక్కీ దాడుల్లో కీలకపత్రాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు వివరాలు వెల్లడించడానికి ఆశాఖ అధికారులు నిరాకరించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రధానంగా పేరుమోసిన బీలీఫ్ ఆసుపత్రి టార్గెట్ లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున జరిగిన దాడుల్లో ఆసుపత్రి వర్గాలు భయాందోళనలో ఉన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలకు లెక్కలు చూపకుండా ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో వైరా నుండి ఏన్కూర్ వైపు వెళ్లే మార్గంలో గుబ్బగుర్తి ప్రాంతంలో పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేసినట్లు సమాచారం. దీంతో పాటు ఖమ్మం చుట్టు పక్కల కోట్లాది రూపాయల విలువచేసే భూములు సైతం కొనుగోలు చేసినట్లు ఐటీ అధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా బీలీఫ్ హాస్పిటల్‌పై ఐటీ దాడులకు కీలకమైన సమాచారం రాబట్టినట్లు తెలిసింది. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సంచుల్లో డబ్బులు తరలించారని, ఏ పార్టీ కోసం ఎందుకు డబ్బుతో పాటు లక్షల్లో వస్తువులు కనికరం లేకుండా అందజేసినట్లు సమచారం. దీనిపై ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రిని నడిపిస్తున్నామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు వసూలు తీసుకుంటున్నాము తప్ప ఎక్కడా కూడా భారం మోపడం లేదని ఐటీ అధికారుల ఎదుట వాదించారు. అక్కడ ఉన్న కొంత మంది రోగులు పేద, సాద అనే తేడా లేకుండా లక్షల రూపాయల్లో బిల్లులు వసూలు చేస్తున్నారని, కొన్ని సందర్భాల్లో ఎంత బతిమిలాడిన యాజమాన్యానికి కనికరం ఉండదని, నిఘా సంస్థలు అక్కడికి చేరుకొని తనిఖీలు చేస్తున్న సందర్భంలో ప్రజలు చర్చించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బీలీఫ్ ఆసుపత్రి యాజమాని రాజకీయాలపై దృష్టి సారించినట్లు అభియోగాలు ఉన్నాయి. గత ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ నుంచి పోటీ చేసి మేయర్ కావాలని కలలు కని చివరకు వెనుకడుగు వేశారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ మేయర్ పదవి వశం కావడంతో మనసు మార్చుకున్నట్లు తెలిసింది. ప్రతి పక్షంలో ఉంటే ఉపయోగం లేదని భావించి అధికార పార్టీకి దగ్గరై ఆనాటి నుంచి నేటి వరకు రాజకీయాల్లో పోటీ పడాలని తాపత్రయ పడుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికల్లో బ్లాక్ మనీ ఖమ్మం నుంచి కోట్ల రూపాయలు సంచుల్లో తరలించనట్లు ఆరోపణలు వినిపిస్తున్న ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది. బీలీఫ్ హాస్పిటల్‌పై నిఘా పెట్టిన కేంద్ర నిఘా వర్గాలు ఫెమా నిబంధనలు పాటించడం లేదని ప్రత్యేక బృందం ఖమ్మం నడిబొడ్డున ఉన్న ఈ ఆసుపత్రి నిర్వాహకుల తెల్ల ముసుగులో దందాకు తెర దించాలనే ఉద్దేశ్యంతో ఐటీ శాఖ అధికారులు నిర్వహించిన దాడులు సంచలనం సృష్టించాయి.

## తలసేమియా వ్యాధిగ్రస్తుల పట్ల పట్టింపేదీ?

వైద్య ఆరోగ్యశాఖాధికారులకు పంపించింది. అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేవలం కొన్ని జిల్లాల నుంచి మాత్రమే పాక్షికంగా సమాచారం ఇచ్చారు.

**- 11 జిల్లాల నుంచి మాత్రమే సమాచారం...**

రాష్ట్ర వైద్య శాఖ నుంచి సమాచారం ఇవ్వాలని వచ్చిన ఆదేశాలను కేవలం 11 జిల్లాల అధికారులు మాత్రమే పాటించారు. వారు కూడా పాక్షికంగా మాత్రమే సమాచారం ఇచ్చారు. ఇందులో నారాయణ పేట, వనపర్తి, భద్రాద్రి, యాదాద్రి, మెదక్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మేడ్చల్, హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల జిల్లాలు ఉన్నాయి. సమాచారం ఇచ్చిన 11 జిల్లాల వైద్యశాఖ అధికారులు తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని తెఇపారు. ఇందులో మంచిర్యాల జిల్లా మెడికల్ సూపరింటెండెంట్ ఇచ్చిన వివరాల ప్రకారం... జిల్లా పరిధిలో పనిచేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ట్రాన్స్‌ఫ్యుషన్ కేంద్రంలో 179 మంది తలసేమియా బాధితులు ఎన్‌రోల్ అయ్యారు. అలాగే 2015 నుంచి తలసేమియా బాధితులకు ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందించడానికి ఇజల్లా కలెక్టర్ డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.7 లక్షలు పుజిఫిల్మ్ బయోకెమిస్ట్రీ సమకూర్చాని తెలిపారు. నిర్మల్ జిల్లా పరిధిలో 21 మంది తలసేమియా సికెట్ సెల్ అనిమియా బాధితుల వివరాలు అందుబాటులో ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎనిమిది మంది బాధజతులు ఎన్‌రోల్ అయి ఉన్నారు. మెదక్ జిల్లాలో తొమ్మిది మంది ఎన్‌రోల్ అయ్యారు. భద్రాద్రి జిల్లాలో 20 నుంచి 30 మంది వరకు తలసేమియా బాధితుల వివరాలు లభించాయి. మొత్తం మీద సమాచార ధరఖాస్తుకు లభించిన వివరాల ప్రకారం కేవలం 237 మంది తలసేమియా బాధితుల వివరాలు మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ నిజానికి బయట ఈ సంఖ్య లక్షల్లో ఉంటుంది. అయితే తలసేమియా బాధితులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం లభించకపోయినా కొన్ని స్వచ్ఛంద సంస్థలు మాత్రం తమ సాయశక్తులా కృషి చేస్తున్నాయి. ఈ విషయంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న టీఎస్ సీఎస్ ని ప్రముఖంగా చెప్పుకోవచ్చు. ఈ సంస్థ తలసేమియా , సికెల్ సెల్ అనిమియాతో పాటు బోన్ మ్యారో చికిత్స కూడా ఉచితంగా అందిస్తుంది. సంస్థ వెబ్‌సైట్‌లో వ్యాధి గురించి దానికి అవసరమైన చికిత్స గు9రించి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచారు. 1998లో 20 మంది తలసేమియా బాధితులతో మొదలుపెట్టి ప్రస్తుతం కొన్ని వేల మందికి సహాయం చేస్తూ తలసేమియా రహిత తెలంగాణ కోసం విశేషమైన కృషి చేస్తున్నారు.

**- ప్రైవేట్ రక్తనిధి కేంద్రాల ఊసే లేదు...**

తలసేమియా బాధితుల వివరాలపై సరైన రీతిలో స్పందించని వైద్యశాఖ అధికారులు రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ రక్తనిధి కేంద్రాల విషయంలో ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. కనీసం ఆ ప్రస్తావన లేకుండానే పాక్షిక సమాచారం ఇచ్చారు. అసలు తెలంగాణలో ప్రైవేట్ రక్తనిధి కేంద్రాలు ఎన్ని ఉన్నాయి, వాటిని ఎవరు పర్యవేక్షిస్తున్నారు అన్న ప్రశ్నలకు సమాధానం దాటవేశారు. బాధజతులకు రక్తం అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తనిధి కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధితుల వారి బందువుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటి సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రైవేట్ రక్తనిధి కేంద్రాల వైపు పరుగులు పెట్టే బాధితులకు చుక్కలు చూపిస్తున్నారు నిర్వాహకులు. ప్రైవేట్ రక్తనిధి కేంద్రాల విషయంలో సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల వారు చెప్పిన ధర ఎంతైనా భరించాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి. తలసేమియా బాధితుల విషయంలో ఈ సమస్య మరీ ఎక్కువ. వారికి మరోఅవకాశం లేకపోవడంతో ప్రైవేట్ రక్తనిధి కేంద్రాలు చెప్పిందే వేదమవుతుంది.

## ఆటోనగర్ స్థలంపై అటవీ శాఖ దాష్టీకం

తమకే తెలియని భూములు నేడు మావే అంటూ అటవీ శాఖ ఆడుతున్న వింత నాటకంలో ఆటోనగర్ బ్రతుకులు చింద్రమైపోతున్నాయి. దశాబ్దాలుగా తమ భూముల రక్షణ గురించి ఒక్కసారి కూడా ఆలోచించని అటవీ శాఖ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక భూ వివాదాలకు తెరలేపింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు పారిశ్రామిక ప్రాంతంలో ఆటోనగర్ ఏర్పాటుకు అటవీ శాఖ ప్రతి చోటా అడ్డంకిగా మారి వివాదాలు సృష్టిస్తుంది. ఆటోనగర్‌కు కేటాయించిన భూముల విషయంలో అర్ధరాత్రి దొంగల్లా అభివృద్ధి పనులపై సృష్టించిన విధ్వంసం స్థానిక ఆటోనగర్ వాసులను విస్మయానికి గురిచేసింది. గతంలో మణుగూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఆటోనగర్ ఏర్పాటును గట్టిగా ప్రతిఘటించి సదరు ఆటోనగర్ భూములు తమవే అంటూ వారి షెడ్డులను నిర్ధాక్షిణ్యంగా కూల్చివేసింది. నాటి ఘటనలతో రెవెన్యూ, ఫారెస్టు అధికారుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిన ఆటోనగర్ వాసులు తిరిగి పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సహకారంతో మణుగూరు పాత ఓల్డ్ ఏరియా స్టోర్స్ ఖాళీగా ఉన్న స్థలంలో షెడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇన్నాళ్లపాటు ఆ భూమివైపు కన్నెత్తి చూడని ఫారెస్టు అధికారులు ఆ భూమి కూడా మాదే అంటూ ఆటోనగర్ వాసులపై దౌర్జన్యానికి దిగారు. నిర్మాణనపు పనులను మంగళవారం అర్ధరాత్రి తొలగించి నానా భీభత్సం సృష్టించారు. ఈ వివాదం అటవీ శాఖ సృషించింది అనే కంటే ఇందులో రాజకీయ కోణమే ప్రధానం అని పలువురు ఆటోనగర్ వాసులు వాపోతున్నారు. తమ బ్రతుకులు బాగుపడతాయని అనుకున్న ప్రతి సారి స్థానిక రాజకీయాల జోక్యం అధికమై కొత్త వివాదాలు తెరమీదకు వస్తున్నాయని బాధితులు బోరున విలపిస్తున్నారు. మణుగూరు ప్రధాన రహదారిపై కొనసాగుతున్న పలు రకాల మెకానిక్ షెడ్‌లను ఒక్క చోటకు చేర్చి ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించాలి అన్న మంచి ఉద్దేశ్యం అటవీ శాఖ ఆనాలోచిత చర్యల మూలంగా దెబ్బతింటుంది. మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకున్న పరిణామాలపై పలువురు ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు.

**ఆటోనగర్ ఏర్పాటుపైనే ప్రత్యేక దృష్టి పెట్టా...**

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



మణుగూరులో ఆటోనగర్ ఏర్పాటుపైనే ప్రత్యేక దృష్టి పెట్టా. ఎన్నో ఏళ్లుగా ఆటోనగర్ కోసం మెకానికి షెడ్ల నిర్వహకులు ఎదురు చూస్తు న్నారు. మణుగూరు రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేస్తే ఫారెస్టు అధికారులు అడ్డు పడ్డారు. ఇప్పుడు మణు గూరు ఏరియాలోని ఓల్డ్ స్టోర్స్ వద్ద ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడ ఫా౦స్టు సమస్య ఉంటే రాష్ట్ర మం త్రి, జిల్లా ఫారెస్టు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా. ఎట్టి పరిస్థితిలోనూ ఆటోనగర్ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటా. ఖచ్చితంగా ఆటోనగర్ ఏర్పాటు చేసేలా కృషి చేస్తాను.

**ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం...**

**తెలంగాణ మోటార్ మెకానికి యూనియన్ అద్యక్షులు పి.కనకయ్య**



మణుగూరులో ఆటోనగర్ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నాం. మణుగూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఏర్పాటు చేస్తే అటవీ శాఖ అధికారులు అడ్డుకున్నారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో మణుగూరు పట్టణంలోని ఓల్డ్ స్టోర్స్ వద్ద ఏర్పాటు చేస్తుంటే మళ్లీ అటవీ శాఖ అధికారులు అడ్డుపతున్నారు. అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రేగా దృష్టికి తీసుకెళ్లాం.

# మానవత్వాన్ని చాటుకున్న వైద్యులు

**-సంకల్పలో అరుదైన శస్త్ర చికిత్స**

**-18 ఏండ్ల నుండి ప్రాణాపాయ స్థితిలో మహిళ**

**-ఎనిమిది గంటల శ్రమతో ప్రాణాన్ని నిలిపారు**

**-విలేకరుల సమావేశంలో డాక్టర్‌ల బృందం**

వైద్యవిభాగం ఖమ్మం, నవంబర్ 9 ప్రభాతవార్త:

మారుమూల గిరిజన తండా కాయకష్టం చేసుకొని రెక్కల కష్టం మీద కుటుంబాన్ని వెల్లదీస్తున్న కుటుంబ పెద్దదిక్కుకు వైద్యులు మానవత్వాన్ని చాటుకొని మానవసేవే మాధవసేవ అనే స్ఫూర్తితో సుమారు ఎనిమిది గంటల శ్రమతో కూడిన చికిత్స చేసి ఓ గిరిజన మహిళ ప్రాణాన్ని నిలిపిన సంఘటన ఇది. ఖమ్మం నగర నడిబొడ్డున ఉన్నటువంటి సంకల్ప వైద్యశాలలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యుల బృందం డాక్టర్ ఏరువ అనిల్‌రెడ్డి, డాక్టర్ వేము గంగరాజు, డాక్టర్ అనితరెడ్డి, డాక్టర్ రాకేష్ వెల్లడించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం బావోజితండాకు చెందిన గుగులోత్ బద్రి (45) అనే గిరిజన మహిళకు సంకల్ప వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్స చేశారు. 18 ఏండ్ల నుండి కడుపులో ఏర్పడినటువంటి కణితి మూలంగా మూత్రాశయం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతుంది. బాధితురాలి భర్త గుగులోత్ రాంకోటి వైద్యుల కాళ్లవేళ్ళ పడి భార్యను ప్రాణాపాయ స్థితి నుండి కాపాడాలని ఆశ్రయించడంతో తక్కువ ఖర్చుతో ఆపరేషన్‌ను నిర్వహించారు. వైద్యులు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి కడుపులో నొప్పి, రక్తం వంటి వ్యాధులు ఉన్నట్లు గుర్తించిన అనంతరం చాలెంజ్‌గా తీసుకొని సుమారు 15 సెంటీ మీటర్ల ఉన్నటువంటి మూడు కేజీల గడ్డను తొలగించారు. ఈ వైద్యుల బృంద ప్రత్యేక చొరవను తీసుకొని అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఈమెకు కిడ్నీలు కూడ దెబ్బతినకుండా కడుపులో ఉన్న గడ్డను చికిత్స ద్వారా తొలగించడం వల్ల ఆపరేషన్ విజయవంతం కావడంతో వైద్యులు ఊపిరిపీల్చుకున్నారు.





హైదరాబాద్ నుండి ప్రత్యేకబృందాన్ని రిస్క్‌తో కూడుకున్న ఆపరేషన్‌ను యూరాలజిస్ట్ అనిల్‌రెడ్డి, సర్జికల్ అనితరెడ్డి సాహోసోపేతమైన నిర్ణయం తీసుకొని ఆపరేషన్‌ను పూర్తి చేశారు.

# ఉచితంగా న్యాయ సేవలు అందించాలి: డాక్టర్ కాపా

వైరా, నవంబర్09, ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ లాయర్లు పేదవారికి ఉచితంగా న్యాయ సేవలు అందించాలని, సలహాలు, సూచనలు చేసి వారికి తగిన న్యాయం చేయాలని సూచించారు. న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, న్యాయంగా అంద రికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. అనంతరం లాయర్లను ఘనంగా సన్మానించారు.



మీల్స్ ఆన్ వీల్స్ భాగంగా వైరాలో వివిధ కూడలిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించే కార్యక్రమం గురించి చర్చించారు. ధాతల సహాయంతో త్వరలో ఏర్పాట్లు చేస్తామని జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ దారా శ్రీనివాసరావు, మైక్రో క్యాబినెట్ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు, గజ్జల కృష్ణమూర్తి, సభ్యులు కెవి.సుబ్బారావు, రామకృష్ణ, చక్రవర్తి, నంబూరి రామారావు, పులి కృష్ణార్జునరావు, ఏపూరి రాజారావు, రాంబాబు, వెంకటేశ్వరరావు, పిచ్చిరెడ్డి, తల్లాడ అధ్యక్షులు రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లు ఇవ్వాలి : ఎంపిపి

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 9

వివిధ ఉద్యోగాలకు సంబందించి దరఖాస్తు చేసుకున్న అర్హత కలగిన ప్రతి ఒక్కరికి లోకల్ ఏరియా సర్టిపికెట్లు జారీ చేయాలని ఎంపిపి మాలోతు శకుంతల రెవిన్యూ అధికారులను ఆదేశించారు. తాహాశీల్దార్ కార్యాల యంలో బుధ వారం రెవిన్యూ అదికారులను కలసి సర్టిఫికెట్ల జారీ అంశాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిద ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న గిరిజన



విద్యార్థులకు సరైన ఆధారాలు కలిగి ఉన్న అబ్యర్థులందరికీ సకాలంలో సర్టిపికెట్లను అందజేయాలన్నారు. తానే స్వయంగా కార్యాలయంలో అభ్యర్థులందరికీ దరఖాస్తులు పూర్తిచేసి అధికారులకు ఇచ్చినట్లు చెప్పారు. సర్టిపికెట్లు అందలేదని అభ్యర్థులు ఆందోళన చెందవద్దని సరైన పత్రాలు సమర్పించిన వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు మండలంలో ఇప్పటివరకు 200 కు పైగా అభ్యర్థులకు లోకల ఏరియా ధృవీకరణ పత్రాలు పొందారన్నారు. కొద్ది పాటి లోపాలు ఉన్నవారికి రెవిన్యూ సిబ్బంది నోటీసులు జారీ చేసారని దరఖాస్తు దారులు వాటిని పరిశీలించి సర్టిపికెట్లు పొందాలని సూచించారు.

## ప్రేమ పెళ్ళి చేసుకున్న దంపతులపై దాడి

ముదిగొండ,నవంబర్ 9, ప్రభాతవార్త :



మండలంలోని గంధసిరి గ్రామంలో జల్లి గోపి (22) అనే యువకుడు అదే గ్రామానికి చెందిన శ్రావణి (19) గత 3సంవత్స రాలుగా ప్రేమించుకుంటున్నామని ఇరువురు పెళ్ళి చేసుకుందామని తమ కుటుంబ సభ్యులకు చెప్పగా అమ్మాయి అమ్మానాన్న అభ్యంతరం చెప్పడంతో ఇరువురు మేజర్ కావడంతో పోలీసులను సంప్ర దించారు. ఎస్సై ఇరువురి కుటుంబ సభ్యులను పిలిపించి వారు మేజర్ కావడంతో పెళ్ళి చేస్తున్నామని కుటుంబ సభ్యులకు సర్ది చెప్పారు. కాగా అక్టోబర్ 8వ తేదీన ఖమ్మం కరుణగిరిలో దండలు మార్చుకొని వివాహం చేసుకున్నారు. ఈ ప్రేమ పెళ్ళి నచ్చని అమ్మాయి తరుపు బంధువులు ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సుమారు 12గంటల సమయంలో జల్లి గోపి తన భార్య శ్రావణి తన ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో సుమారు 30మందితో శ్రావణి వాళ్ళ తల్లిదండ్రులు కర్రలతో వచ్చి తలుపులు పగలగొట్టి గోపి దంపతులను ఇష్టం వచ్చినట్లు కొట్టి గోపిని చంపటానికి ప్రయత్నించారని ఆ ప్రయత్నంలో తన భార్య అడ్డురావడంతో వదిలేసి నా భార్య అయిన శ్రావణి నోట్లో గుడ్డలు పెట్టి బలవంతంగా తీసుకొని వెళ్ళారని బుధవారం పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ముదిగొండ ఎస్సై తోట నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాంప్రదాయబద్ధంగా అయ్యప్ప పడిపూజ



కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానం కార్యక్రమంలో భాగంగా 6వ,రోజు బుధవారం కామేపల్లి పంచాయితీ ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం నిర్వహించారు.సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పడిపూజలో పీఠం గురుస్వామి తంగిళ్ళపల్లి తిరుపతయ్యస్వామి,కన్నమాల వెంకటేశ్వర్లుస్వామి, భాగం రామారావు స్వామి, బంజరా వెంకన్న స్వామి, దుంపటి ఉపేందర్ స్వామి, గుగ్గిళ రవి స్వామి, సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, గ్రామ పెద్దలు భూక్యా లాలు తదితరులు పాల్గొన్నారు.కాగా అన్నదానం చేసిన అర్జున్ దంపతులను అయ్యప్ప భక్త మండలి శాలువా కప్పి సత్కరించారు.



## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ములకపాడు గ్రామానికి చెందిన కటుకూరు ఉదయ్‌కుమార్, పలాడి రామకృష్ణ అనే ఇద్దరు వ్యక్తులపై దుమ్ముగూడెం పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పలు గ్రామాలలో తెల్ల రేషన్‌కార్డుదారుల వద్ద నుండి రేషన్‌బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని ఎక్కువ ధరకు అమ్ముకోవాలని, బియ్యాన్ని కొని నిల్వ చేసి ఉంచినట్లుగా నమ్మదగిన సమాచారంతో దుమ్ముగూడెం పోలీసులు వారి ఇంటి వద్ద సోదాలు నిర్వహించగా 56 తెల్లటి బస్తాలలో 2016 కేజీల రేషన్‌బియ్యాన్ని స్వాదీనం చేసుకోవాలని, ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు విలేకర్లకు తెలిపారు. పట్టుకున్న బియ్యం విలువ రూ.30,240లుగా ఉంటుందని అంచనా వేశారు.

## సారా కేసులో ముగ్గురు వ్యక్తులు బైండోవర్



కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను బైండోవర్ చేసి తహశీల్దార్ జి.కృష్ణ ఎదుట హాజరు పర్చిన్నట్లు సింగరేణి ఎక్సైజ్ సీఐ ఎండి జుల్ఫికర్, ఎస్సై బి.వెంకటరమణ బుధవాంర తెలిపారు.సారా కేసులో శివరాత్రి సురేష్, సీత, కోటమ్మలను బైండోవర్ చేసిన్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎస్‌డి జాన్‌పాషా పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వైస్ చైర్మన్ ఇంటిపై దాడి అమానుషం

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా ఇంటిపై దాని ఇల్లెందు అఖిలపక్ష రాజకీయ పార్టీలు ఖండించాయి. సోమవారం అర్ధరాత్రి వైస్ ఛైర్మన్ ఇంటిపై దాడి చేయడం అమానుషమని ఇల్లెందు పట్టణ అఖిలపక్ష నాయకులు టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న పార్టీ నాయకులతో సమావేశమై దాడి అంశంపై చర్చించారు. ఇలాంటి దాడులు చేసుకునే సంస్కృతి ఇల్లెందు పట్టణంలో లేదని, ఎలాంటి చర్యలు వారు చేసిన ఇది సరైన విధానం కాదని ఈ దాడిని అందరూ ఖండించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దాడి విషయంపై మిగతా పార్టీలను సంప్రదించి మీడియా సమావేశం నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. సమావేశంలో సీపీఐ నాయకులు బంధం నాగయ్య, టీడీపీ నాయకులు ముద్రగడ వంశీ, చాందావత్ రమేష్ బాబు, కాంగ్రెస్ నుంచి సుదర్శన్‌కోరి, పోశం వెంకటేశ్వర్లు, బీజేపీ నుంచి దోమల మహేష్, శివలాల్‌లు పాల్గొన్నారు.

## ఇఫ్టూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



గుండాల, నవంబరు 9 ప్రభాతవార్త :

ఐఎఫ్‌టియు ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆరో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు యనగంటి రమేశ్ అన్నారు. నేడు ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో జిల్లా మహాసభ నిర్వహిస్తున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని బుధవారం కాచనపల్లిలో గోడప్రతులను విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆటో, ట్రాక్టర్ డ్రైవర్లు చాలీచాలని జీతంతో జీవనం కొనసాగిస్తున్నారని వారి సమస్యల పరిష్కారం దశగా కార్యాచరణ సిద్దం చేయడం కోసం నిర్వహించతలపెట్టిన మహాసభలకు డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్తి కళ్యాన్, మూడు వీరు, అటికం శ్రీను, పూసం కృష్ణ, కీసరి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సత్వరం స్పందిస్తాం: ఛైర్మన్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకం పరిధిలోగల 24వార్డులలో ఎటువంటి సమస్యలున్నా వెంటనే స్పందిస్తామని వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని 9,10 వార్డులలో ఆయన పర్యటించి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశా పాతభవనానికి ప్రధాన రహదారికి మధ్యగల మురుగుకాలువపై వెంటనే కల్వర్టును ఏర్పాటు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. వైద్యశాలలోకి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అక్కడి ప్రజలు ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించారు. అదే విధంగా గవర్నమెంట్ వైద్యశాల వద్ద బస్‌షెల్టర్ నిర్మాణానికి స్థలాన్ని సైతం పరిశీలించారు. అనతరం 9వ వార్డులో పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణ పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అంకుశ్‌షావలి, ఏఈ శంకర్, తెరాస యువజన పట్టణ అధ్యక్షులు మెరుగు కార్తీక్, నాయకులు రేఖరవిశంకర్, హోటల్ సత్యం తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ చట్టాలు, శిక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నీలిమ ఆదేశాలతో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం న్యాయవాదులు పీ.ఆర్.తిరుమలరావు, ఎం.వీ.రమణ, బి.శారద, యు.గౌతమ్‌లు పాల్గొని పోక్సో చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, మోటార్ వెహికల్ చట్టం, బాల్యవివాహాల చట్టాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలు, అమలు, శిక్షల అమలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎల్.వెంకటేశ్వర్లు, పలువురు అధ్యాపకులు, మండల లీగల్ ఎయిడ్ కౌన్సిల్, మండల లీగల్ సర్వీస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య భూములను రక్షించి తీరుతాం

### -రాష్ట్రీయ వానర సేన అధ్యక్షులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా పురుషోత్తపట్నంలో భద్రాద్రి రామయ్యకు ఉన్న 917 ఎకరాల భూములను రక్షించి తీరుతామని ప్రకటించిన రాష్ట్రీయ వానర సేన అధ్యక్షులు అన్నారు. గత కొన్నేళ్లుగా ఆక్రమణకు గురైన 917 ఎకరాల ఆలయ భూములపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది, సుప్రీం కోర్టు న్యాయవాది కే.మల్లికార్జున మూర్తి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పిటిషన్ వేసిన పది రోజుల్లోనే ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. అక్రమణకు గురైన భూములను కాపాడి మళ్లీ ఆలయానికి అప్పగిస్తామని అవసరమైతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తామని తెలిపారు. పాల్గొన్న రాష్ట్రాల వానర సేన అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం, చర్ల మండలాలకు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చర్ల విద్యుత్ శాఖ ఏడీఈ శేషాద్రినాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ లైన్ పనుల నిమిత్తంలో భాగంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు దుమ్ముగూడెం, చర్ల మండలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దివ్యాంగులకు ఉపకరణాలు ఇచ్చేందుకు ఈ నెల 15వ తేదీన కొత్తగూడెంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల విద్యశాఖాధికారి సున్నం సమ్మయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలలోపు ఉన్న దివ్యాంగులు, ఆదార్‌కార్డ్, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆహార భద్రత కార్డు, సదరన్ సర్టిఫికేట్, రెండు ఫోటోలతో శిభిరానికి హాజరుకావాలని, మరింత సమాచారం కోసం ఐఈఆర్‌పీ కే.రాగిని, 9963280621, కే.జానకి 9666779962 నెంబర్‌లను సంప్రదించగలరని ఎంఈవో తెలిపారు.

# కమ్యూనిస్టులను విమర్శించే అర్హత మతోన్మాదులకు లేదు

### -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:




ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికలలో కమ్యూనిస్టులు తెరాసకు మద్దతు ఇవ్వటం బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర అధక్షులు శ్రీధర్‌రెడ్డి కమ్యూనిస్టులను చులకన చేసిన ఆరోపణను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు తప్పు పట్టారు. మునుగోడు ఎన్నికలలో కమ్యూనిస్టులు సైందవ పాత్ర అని శ్రీధర్ రెడ్డి విమర్శించడం శోచనీయమన్నారు. కానీ బిజెపిలా కమ్యూనిస్టులు శిఖండి పాత్ర పోషించలేదని, ధర్మం కోసం, న్యాయం కోసం సత్యహరిచంద్రుని త్యాగ పూరిత పాత్ర పోషించారని బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి తెలుసుకోవాలని హితవు పలికారు. 2023 ప్రజా సంక్షేమ కురుక్షేత్ర సంగ్రామ ఎన్నికలలో కమ్యూనిస్టులు నిలవరని కించ పరిచే శ్రీధర్ రెడ్డికి కమ్యూనిస్టులంటే భయమెందుకని ప్రశ్నించారు. అత్యాశతో అర్రులు చాస్తున్న బిజెపి కుట్రలను తెలంగాణ ప్రజలు విశ్వసించారనీ మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. అయోధ్య రాముని పేరుతో రాజకీయం చేయడానికి ఇది దక్షణ భారత అయోధ్య అని, రాముని పేరుతో రాజకీయం చేయడానికి ఇదీ దక్షిణ అయోధ్యలో కొలువై ఉన్న భద్రాద్రి లౌకిక రాముడు ఉన్న ప్రదేశం అని అన్నారు. తెలంగాణ ప్రజలు మత రాజకీయాలను విశ్వసించరని అన్నారు. ప్రజలకు ఉన్న మత విశ్వాసాలను ఆసరా చేసుకొని మతోన్మాద రాజకీయాలు చేస్తామంటే ఒప్పుకునేది లేదని అన్నారు. బిజెపి మతోన్మాద రాజకీయాలను ఓడించటం కమ్యూనిస్టుల విధి అన్నారు. దేశ లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే కమ్యూనిస్టుల కర్తవ్యమని అన్నారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సార్వభౌమధికారానికి, భారత రాజ్యాంగం స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బి.వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నరసారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, నాయకులు గంగ, నాదెళ్ళ లీలావతి, డి.లక్ష్మి, యు.జ్యోతి, కుంజ శ్రీనివాస్, నకిరేకంటి నాగరాజు, కోరాడ శ్రీనివాస్, ఎం.వి.ఎస్.నారాయణ, బి.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

న్యాయసేవల దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ యం.నీలిమ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఉప కారాగారం నందు ముద్దాయిలుకి న్యాయ సదస్సు నిర్వహించి, ఉచిత న్యాయ సహాయంపై ఉన్న వెసులుబాటును ఎలా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో గవర్నమెంట్ స్కూల్ బాలురు, బాలికలకు న్యాయ సహాయంపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అందులో విద్యార్థులు ఏమి అవగాహనా చేసుకున్న విషయాలు పైన ఎగ్జామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైలర్ ఉపేందర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యంవి.రమణ, న్యాయవాదులు వెంకటేశ్వర్లు, తిరుమలరావు, సంధ్య, జగదీష్, సఖీ సెంటర్ అడ్మిన్ శుభశ్రీ, సైకో కౌన్సిలర్ రూప తదితరులు పాల్గొన్నారు.



## కరకట్ట నిర్మించాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల పరిధిలోని సుందరయ్యనగర్ ప్రజలు గోదావరి వరదలు గ్రామాలకు రాకుండా కరకట్టను నిర్మించాలని బూర్గంపహాడ్ మండల అధికారికి సమస్యలతో కూడిన వినతిపత్రం సీనియర్ అసిస్టెంట్ బి.కీర్తికి అందజేశారు. మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి పంపిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గోదావరికి పోలవరం ప్రాజెక్టు కట్టడం వల్ల గోదావరి వరదలు విపరీతంగా వరదలు గ్రామాలను నీటిలో ముంచుతున్నాయని అన్నారు. అందుకోసం కరకట్ట నిర్మించాలని సిపిఎం పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, భయ్యా రాము, రాయల వెంకటేశ్వర్లు, సభ్యులు ఆదురి నరసింహారావు, గుండం గటుట్ట అప్పారావు, విలాసాగర్ రజని, మన్యం చంద్ర, మీనా, ముత్తాసు, శ్రీదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత కీలకపాత్ర పోషించాలి

### -పిఏసియస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో యువకులు కీలకపాత్ర పోషించాలని సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల యువజన అధ్యక్షుడు గోనెల నాని అధ్యక్షతన మోతె పట్టినగర్‌లో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ రోజుల్లో రాజకీయాల్లో యువకులు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పినపాక నియోజకవర్గంలో చేస్తున్న అబివృద్ధిని అందరికి తెలిసేలా గ్రామాల్లో యువత బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులను కలుపుకొని రాజకీయాలు చేయాలన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయన్నారు. టీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం మండల యూత్ ఇన్చార్జ్ హర్ష నాయుడు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వచ్చే ఎన్నికల్లో కాంతారావుని అత్యధికమైన మెజారిటీతో గెలిపించి మంత్రి స్థానంలో నిలపాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్నుకున్న గ్రామ కమిటీలో అధ్యక్షులుగా శనగ సర్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎనపల్లి సూర్యతేజ, వైస్ ప్రెసిడెంట్‌లుగా బురం రాజు, బొడ ప్రసాద్, కర్నాటి దుర్గ ప్రసాద్, జనరల్ సెక్రటరీగా చల్లా సంతోష్, గ్రామ యువత మొత్తం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి ఎడమకంటి సుధాకరరెడ్డి, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచంద్రరావవు, మండల వైస్ ప్రెసిడెంట్‌లు భగవాన్‌రెడ్డి, జైచంద్ర, సారపక యూత్ ప్రెసిడెంట్ లక్ష్మీచైతన్యరెడ్డి, మోతె పట్టినగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుదె వెంకటనరసయ్య, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు బండారి వంశీ, మండల ప్రచార కార్యదర్శి తోకల సతీష్, మండల యువజన నాయకులు కాధర్, మండల నాయకులు కోట రమేష్, మందా ప్రసాద్ సుధాకర్, పవన్, గ్రామస్తులు శ్రీహరి, సీతారాములు, నరసింహారావు, సీతయ్య, రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విజయ విఘ్నేశ్వరాలయంలో అయ్యప్ప మాలధారణలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
పట్టణంలోని శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో అయ్యప్ప భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. అయ్యప్ప దీక్షను చేపట్టే మాలధారులు సైతం ఈ ఆలయంలో ఎంతో నిష్టనియమాలతో ప్రత్యేక పూజల్లో పాల్గొని అయ్యప్ప చేపడుతున్నారు. పూజారి వేదాంతం శ్రీనివాస్‌లు శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో అయ్యప్ప మాలధారణలు చేసే భక్తులచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు అయ్యప్ప దీక్షా విశేషాలను, నియమ నిబంధనలను వివరిస్తూ



ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కనే గల శ్రీ విజయ విఘ్నేశ్వర ఆలయంలో ఎంతో ప్రశస్తి పొందినందున అధిక సంఖ్యలో అయ్యప్ప మాల వేసుకునే భక్తులు ఈ ఆలయంలో మాలధారణలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రతి బుధవారం సాయంత్రం భజనా కార్యక్రమాలను నిర్వహిస్తూ అయ్యప్ప దీక్షా ధారులలో ఆధ్యాత్మికతను భోదిస్తున్నారు. నమ్మికొలచి దీక్షను చేపట్టే భక్తులకు అయ్యప్ప అభయంగా ఉండటమే కాకుండా పరివారంలో సుఖసంతోషాలు పరిఢవిల్లేలా ఆశీర్వదిస్తారని పేర్కొన్నారు. దీక్షను చేపట్టే అయ్యప్పలు దీక్షా నియమాలను కఠినంగా పాటాంచాలని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో గురుస్వాములు కోటేశ్వర్‌రావు, ఏటూజడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకు కృషిచేద్దాం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్‌రావు, మండల కార్యదర్శి పొడుగు నర్సింహారావు పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లెందు మండల పరిధిలోని రొంపేడు, కొమ్ముగూడెం గ్రామ కమిటీల ఆధ్వర్యంలో అమరుడు కొండ్రు భద్రన్న స్మారక స్థూపం వద్ద అమరవీరుల వర్ధంతి సభను ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాధికారం, సమసమాజ స్థాపనకు, నూతన ప్రజాస్వామ్య విప్లవ లక్ష్య సాధ్యానకు ప్రతి ఘటన ఉద్యమంలో ఎంతో మంది తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. అమరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకనభద్దులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.నాగేశ్వర్‌రావు, తొగర సామేల్, సువర్ణపాక



పార్వతి, రాంబాబు, సురేశ్, ధనుంజయ్, వెంకటేశ్వర్లు, కోటయ్య, శివ, నాగార్జున్, వీరస్వామి, రామస్వామి, శ్రావణ్ పాల్గొన్నారు.

# ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో ఉర్దూ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేసి ఉర్దూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చూడాలని జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్‌పాషా అన్నారు. బుధవారం అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవంను పురస్కరించుకుని స్టేషన్ బస్తీలోని ఎంపీపీఎస్ పాఠశాలలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ఉర్దూ ఉపాధ్యాయురాలు అతీయ ముంతాజ్‌ను ఘనంగా పూజలమాలలు, శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉర్దూ దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పాఠశాలలో గత 20 సంవత్సరాలుగా ఎస్‌జీటీగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలిని సన్మానించడం ఎతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1221 ప్రాథమిక 240 ఉన్నత ఉర్దూ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ



పాఠశాలల్లో సగంకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఫలితంగా విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యాభోదన జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థ సభ్యులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హింద్ కార్యకర్తలు షేక్.అబ్దుల్ సమద్, షేక్.యూసుఫుద్దీన్, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత జానపాటి మృతి

**మధిర, నవంబర్ 9, ప్రభాతవార్త :**
మధిర మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జానపాటి నర్సింహారావు (70) అరాకొగ్యంతో మృతి చెందారు. తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జానపాటి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి గ్రామ సర్పంచ్ సంధ్య వంశీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు రావి రాల సత్య నారా యణ, బం డారు గంగాధర్‌రావు, చాపలమడుగు రాము ల ు త ది త ర ు ల ు



నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించాలి



**మధిర, నవంబర్ 9, ప్రభాతవార్త :**
చెకుముకి సైన్స్ సంబురాల గోడ పత్రికను ప్రభుత్వ ఉన్నత పాఠశాల సీపీఎస్ నందు ఎంఇఒ వై ప్రభాకర్, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి ప్రభూదయాల్ ఆవిష్కరించారు. విద్యార్థులలో దాడి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికి తీయడానికి చెకుముకి సైన్ సంబురాల పరీక్ష తోడ్పడుతుందని తెలిపారు. ఈ నెల 18న పాఠశాల స్థాయిలో 22న మండలస్థాయిలో 27న జిల్లా స్థాయిలో సంబురాలు, పరీక్ష నిర్వహించ బడుతుందని, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల పాఠశాలలకు చెందిన 8,9,10 విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరీక్షలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, ప్రధానోపాధ్యా యులు నారాయణ, విజయశ్రీ, సాయికృష్ణ, పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్

**మధిర, నవంబర్ 9, ప్రభాతవార్త :**



జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు బుధవారం మధిర పట్టణంలో పర్యటించారు. దీనిలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ మొండితోక లతతో కలసి స్కూల్ ఆవరణలో ఉన్న వసతులను, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పరిశీలించారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్‌ను విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్‌లను ఆయన పరిశీలించారు. స్కూల్‌లో ఉన్న తరగతి గదుల్లోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, అలానే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దేందకు ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## ప్రతీ పంచాయతీలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు



**కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
ప్రతీ పంచాయితీలో తెలంగాణ క్రీడా ప్రాంగణంను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా అన్నారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, స్థలాల గుర్తింపు, చేపట్టాల్సిన పనులపై మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బందితో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇప్పటికే మండలంలో 20 పంచాయితీలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మరో 4 పంచాయితీల్లో ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించాలని కోరారు. క్రీడా ప్రాంగణాల్లో చేపట్టాల్సిన పనులను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. క్రీడా ప్రాంగణాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ క్రీడలను మరింతగా ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులు క్రీడా ప్రాంగణాలను వినియోగించుకోవాలని కోరారు. పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది బాధ్యతయుగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తద్వారా నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించి ఆదర్శంగా నిలవాలని అన్నారు. విధి నిర్వహణలో ఎంత మాత్రం అలసత్వంను వహించవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీవో జీవీఎస్, ఏపీవో ఏ.శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శులు జి.నెహ్రూ, పెంద్ర అనిల్‌కుమార్, బి.రవికుమార్, చరణ్, రమేష్, సురేష్, రాజేష్, రవి, హెచ్.పార్వతి, అనురాధ, బి.వెంకటేష్, మోహన్, నాగేశ్వరావు, సీతారాములు, టీఏలు భాస్కర్, బావ్‌సింగ్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జగడం సాయిపై రౌడీషీట్

**కొత్తగూడెం క్రైం, నవంబర్ 9 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఆదేశాలపై కొత్తగూడెం పట్టణం పాత కొత్తగూడెం ఏరియాకు చెందిన అలవాటు పడిన పాత నేరస్తుడు, ఇటీవల బడికెల సందీప్ అలియాస్ బాబీ హత్య కేసులో ముద్దాయి అయిన పల్లం సాయికుమార్ అలియాస్ జగడం సాయిపై కొత్తగూడెం త్రీటౌన్‌లో రౌడీసీట్ నమోదు అయింది. ఇతడు 3వ టౌన్ పీఎస్ పరిధిలో 9 కొట్లాట కేసులు , లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కొట్లాట కేసులలో ముద్దాయిగా ఉన్నాడు. అలాగే



ఇటీవల అక్రమ ఆయుధాలు కలిగి ఉన్న కేసులో కూడా ముద్దాయిగా ఉన్నాడు., ఇటీవల బడికెల సందీప్‌ని హత్య చేసి ప్రస్తుతం జైలులో ఉన్నాడు. ఇంకా పట్టణంలో ఎవరు రౌడీ కార్యక్రమాలకు, హత్యలు, హత్యాయత్నాలు, ఇతర గొడవలకు పాల్పడినా, భూ ఆక్రమణ కేసులలో పాల్గొనినా 2 అంతకంటే ఎక్కువ కేసులున్నా వ్యక్తులను గుర్తించి వారిపై రౌడీషీట్‌లు తెరబడుతుందని సీఐ తెలిపారు.




## ఆటో డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి

పాల్వంచ క్రైం, నవంబర్ 9 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలో తిరిగే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని పాల్వంచ సీఐ నాగరాజు అన్నారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లు, ఓనర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనర కల్పించారు. ఆటోలకు అందరు టాప్ నంబర్లు వేసి రూల్స్ పాటించాలని, కొందరు ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఎస్సై నరేష్, ట్రాఫిక్ ఎస్సై నాగబిక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

## రిలయన్స్ అధినేత దిష్టిబొమ్మ దహనం

జూలూరుపాడు, నవంబర్ 9 - ప్రభాతవార్త:



మండలకేంద్రమైన జూలూరుపాడు ప్రధాన సెంటర్‌లో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. నేచర్స్ సంస్థను రియలన్స్ సంస్థ ఒప్పందం చేసుకోవడంలో భాగంగా మోడ్రన్ సెలూన్ సాపులు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో, ముఖ్య పట్టణాల్లో మండల హెడ్ క్వార్టర్లలో మెడ్రన్ సెలూన్‌షాపులు పెట్టాలని భావిస్తున్నారని, దానికి వ్యతిరేకంగా ఈ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల సత్యనారాయణ, మాడుగుల నాగరాజు, కడియాల పుల్లయ్య, వల్లోజు రమేష్, మాడుగుల నరేష్, చిరంజీవి, రాంబాబు, సత్యనారాయణ, నరేష్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కట్టడాలు నిలుపుదల చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీనగరం, పెద్దనల్లబెల్లి గ్రామాలలో ప్రభుత్వ స్థలాల్లోని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలను నిలుపుదల చేయాలని, ఏఎస్పీ, ఏవీఎస్పీ డివిజన్ అద్యక్షులు సోందె మల్లుదొర ప్రభుత్వ అదికారులను డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 1/70 చట్టానికి విరుద్దంగా గిరిజనేతరుల అక్రమ కట్టడాలకు అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని, నిర్మాణాలు జరుగుతున్న ఆ గ్రామాలలో విచారణ జరిపి అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని ఆయన దుమ్ముగూడెం తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

## మృత్యువుతో పోరాడుతున్న వానరం

### - అయ్యో పాపం తప్ప

### పట్టించుకునే వాళ్లే కరువు

చంద్రుగొండ, నవంబర్ 9 - ప్రభాతవార్త:

ప్రమాదశాత్తు పొట్టపేగులు బయటికి వచ్చి గత రెండు రోజుల నుంచి మృత్యువుతో పోరాడుతున్న వానర ప్రాణాన్ని కాపాడాలన్న మానవత్వం మనుషులు మరిచిపోవడంతో తన ప్రాణాన్ని కాపాడాలని ఆ వానరం మనుషుల వైపు చూస్తున్నతీరును చూస్తే దయ నియంగా ఉంది... కొందరు ఆ వానరాన్ని కాపడాలని ఉన్న వానరాలు మనుషులపై చేస్తున్న దాడులు గుర్తుకొచ్చి చూసి ఏమీ చేయలేక వెళ్లిపోతున్నారు తప్ప వానరాన్ని కాపాడలేక పోతున్నారు. ఈ ఘటన చంద్రుగొండ మండలం ఎస్సీ బాలుర వసతి గృహం సమీపంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని చంద్రుగొండ పంచాయతీ ప్రధాన సెంటర్ పక్కన ఎస్సీ బాలుర హాస్టల్ ఎదురు రోడ్డులో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... వానర సైన్యంలో ఒకటి ఇంటికి కంచగా ఏర్పాటు చేసిన ఇనుప రేకులకు ప్రమాదశాత్తు వానరం పొట్ట కింద భాగంలో



రేకు కోసుకుపోవడంతో అక్కడే ఆ వానరం పేగులు బయటికి వచ్చి కదలలేని స్థితికి చేరుకుంది. బుధవారం పలువురు కంటపడటంతో ఫోటోలుతీసి వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయడంతో ఈ వానరాన్ని చూసేందుకు ప్రజలు అక్కడకు చేరుకున్నారు. దానిని కాపాడాలని దగ్గరకు వెళ్తే వేరే వానరాలు సైన్యం మనుషులపై దాడి చేస్తాయని ఒక వైపు ఉంటే మరోవైపు గ్రామంలో మనుషులపై చేస్తున్న దాడులను బట్టి మనకు ఎందుకులే అనుకుంటూ మరికొందరు ఉన్నారు. దీంతో గత రెండు రోజుల నుంచి ఆ వానరం మృత్యువుతో పోరాడుతున్న వానరకు సకాలంలో వైద్యం అందిస్తే బ్రతికింది అంటూ పలువురు తెలిపారే తప్ప ఎవరూ ముందుకు రాకపోవడంతో దురదృష్టకరము ఆ వానరం మృతి చెందిన తర్వాత పూజలు చేస్తూ సంప్రదాయ బద్దంగా అంత్యక్రియలు చేసే కంటే ప్రాణం ఉన్నప్పుడే బ్రతికిస్తే బాగుంటుందని కొందరు చెప్పుకుంటున్నారు. గత కొన్ని నెలల క్రితం ఇదే మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ శ్రీరాంపూరంలో ఒక వానరంకు అస్వస్థతకు గురి కావడంతో అక్కడ గ్రామస్తుల సహకారంతో వానర ప్రాణాన్ని కాపాడేందుకు శ్రమించినా మృతి చెందడంతో గ్రామంలోనే అందరూ కలిసి మనిషి మృతి చెందితే ఏ విధంగా అంత్యక్రియలు జరుగుతాయో అదే విధంగా వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన ఇదే వార్తా పత్రిక ద్వారా ప్రజల ముందుకు తీసుకొచ్చిన విషయం పాఠకులకు విధితమే. ఈ వానరానికి ఎవరైనా వైద్యం చేయించి బ్రతికించాలని ఆశిద్దాం.



## ఈ నెల 12న ప్రధానమంత్రి పర్యటనను అడ్డుకుంటాం

కొత్తగూడెం, నవంబర్ 9 - ప్రభాతవార్త:

ఈ నెల 12వ తేదీన రామగుండంలోని ఎరువుల కర్మాగారాన్ని మరలా ప్రారంభించేందుకు వస్తున్న ప్రధానమంత్రి మోడీ పర్యటనను టీబీజీకేఎస్‌తో పాటు అన్ని జాతీయ కార్మిక సంఘాలు అడ్డుకుంటామని తీర్మానం చేశామని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావ్, ముప్పాని సోమిరెడ్డిలు అన్నారు. బుధవారం కొత్తగూడెం హెడ్డాఫీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రధాని పర్యటనను నిరసిస్తూ 10వ తేదీన



నల్లబ్యాడ్జీలతో నిరసన, 11వ తేదీన రామగుండంలో నిరసన ర్యాలీ ఉంటుందని అన్నారు. కార్మికులు రేయింబవళ్లు కష్టపడి సంపాదిస్తున్న సొమ్ములో కేంద్ర ప్రభుత్వానికి ఇన్‌కం ట్యాక్స్ రూపంలో చెల్లించనున్నారని, ఇటువంటి ట్యాక్స్‌ను రద్దు చేయాలని, 2014లో జరిగిన తొలి అసెంబ్లీ సమావేశంలో సీఎంతో పాటు టీబీజీకేఎస్ యూనియన్ తీర్మానం చేసి పంపించడం జరిగిందని, నేటికీ సుమారు 8 ఏళ్లు అయినా ఈ విషయంపై ఎటువంటి యాక్షన్ లేదన్నారు. ఈ కార్యక్రమంలో దేవ వెంకటేశం, ఏరియాల ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, రజాక్, కూసన వీరభద్రం, మల్లేష్, జేబీ మోహన్, ఇ.మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాజేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఔషద మొక్కల వనం ప్రారంబోత్సవం

కొత్తగూడెం, నవంబర్ 9 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్‌లోని 132 కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో డైరెక్టర్ సత్యనారాయణరావు బుధవారం ఔషద మొక్కల వనాన్ని ఆయన ప్రారంభించారు. అదే విధంగా 220వీ, 200 ఏహెచ్ బ్యాటరీ చార్జర్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి ఆన్ చేశారు. ఔషద మొక్కలను పరిశీలించి వాటి శాస్త్రీయ నామాలు, వాటి ఉపయోగాల గురించి అడిగి



తెలుసుకున్నారు. మెరుగైన ప్రతిభ కనపర్చిన ముగ్గురు కార్మికులు లక్ష్మీపతిరావు, సుర్వి రాజశేఖర్, రాయలింగులకు ఆయన ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం ఎల్‌వీ గణపతిరావు, జీఎంలు వైజీకే మూర్తి, నాగేశ్వరరావు, డీజీఎంలు కేవీ రావు, రాజవీ్‌కుమార్, రమేష్‌బాబులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో అందరూ కలిసి కట్టుగా పనిచేయాలి : కొత్వాల

పాల్వంచ, నవంబర్ 9 - ప్రభాతవార్త:

రైతుల శ్రేయస్సుకే తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేపట్టిందని, అధికారులు, సహకార సంఘాల అధ్యక్షులు కలిసికట్టుగా పనిచేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో జిల్లా సహకార సంఘాల అధ్యక్షులు, సహకార శాఖ అధికారులుసివిల్ సప్లై, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘాల సీఐవోలు, సెంటర్ ఇంచార్జిలతో ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... దళారుల బారి నుంచి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు డీసీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డీసీవో వెంకటేశ్వర్లు, డీసీఏవో సుబ్బారావు, డీఎం త్రినాధ్‌బాబు, డీసీఎస్‌వో మల్లికార్జున్ బాబు, వ్యవసాయశాఖ ఏడీఏ రవి, డీసీసీబీ డైరెక్టర్‌నిమ్మల పుల్లారావు, మండె వీరహన్మంతరావులు పాల్గొన్నారు.

# దళిత బాంధవుడు సీఎం కేసీఆర్ : ఎమ్మెల్యే



దళితబంధు షాపులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వనమా

పాల్వంచ, నవంబర్ 9 - ప్రభాతవార్త: దళిత బాంధవుడు సీఎం కేసీఆర్ అని, దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాసకాలనీలో హర్షిత్ టెంట్‌హౌస్, ఇందు ఇంజనీరింగ్ వర్క్స్ షాపులను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, వేల్పుల దామోదర్, పాల్వంచ కమిషనర్ చింతా శ్రీకాంత్, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, మంతపురి రాజుగౌడ్, మల్లెల శ్రీరాంమూర్తి, కొత్తగూడెం కౌన్సిలర్లు సాహెరా బేగం, బీమా శ్రీధర్, రావి రాంబాబు పాల్గొన్నారు.

## నేటి నుంచి డబ్ల్యూపీఎస్ ఆధ్వర్యంలో హాకీ పోటీలు

కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 9 - ప్రభాతవార్త:



పనులను పరిశీలిస్తున్న ఎస్‌వోటు జీఎం

సింగరేణి డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో నిర్వహించే కంపెనీ స్థాయి హాకీ పోటీల నిర్వహణ ఏర్పాట్లను ఏరియా ఎస్‌వోటు జీఎం ఆర్.నారాయణరావు పరిశీలించారు. గౌతంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ క్రీడా మైదానంలో ఈ పోటీలు జరుగుతాయని, క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, సీనియర్ పీవోలు మజ్జి మురళి, సుధాకర్, వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్, రాజశేఖర్, కే.శ్రీనివాసరెడ్డి, మురాద్, మోహన్‌రెడ్డి, ప్రేంకుమార్, అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అవినీతి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

పాల్వంచ టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త: పాల్వంచలోని నెహ్రూనగర్‌లో ఉన్న నారాయణ విద్యాసంస్థలో బీహెచ్‌ఈఎల్ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో - అవినీతి నిర్మూలన అనే అంశంలో పిల్లల్లో అవగాహన పెంచేందుకు వ్యాసరచన, పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. పోటీ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి బహుమతులు అందించారు. హెచ్‌ఎం నాగభూషణం, బీహెచ్‌ఈఎల్ కొత్తగూడెం శాఖ అధికారి వసంతరావులు పాల్గొని మాట్లాడుతూ... దేశంలో అవినీతి పెరుగుదలను నివారించడంలో భావి భారత పౌరులైన విద్యార్థులు ఎటువంటి పాత్ర పోషించాలో వారు వివరించారు. అవినీతిని ప్రారద్రోలి దేశాన్ని అవినీతి రహిత దేశంగా మార్చడంలో విద్యార్థులకు, ప్రధానంగా తల్లి,దండ్రి, గురువు పాత్ర చాలా ఉందని అన్నారు. శ్రీనివాసులు, శ్రీనివాసరావు, నిహారిక, విద్యా సంస్థల ఏజీఎం కోటేశ్వరరావు, హెచ్‌ఎం నాగభూషణం పాల్గొన్నారు.




## ఘనంగా అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవం




కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త: అంతర్జాతీయ ఉర్దూకవి, ప్రముఖ రచయిత డాక్టర్ అల్లమా మహ్మద్ ఇక్బాల్ జయంతిని అంతర్జాతీయ ఉర్దూ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా అనానరు. ఇల్లెందు పట్టణంలోని స్టేషన్ బస్తీలో ఉన్న ఎంపీపీ ఉర్దూ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ఎస్‌జీటీ ఉర్దూ టీచర్ అతీయ ముంతాజ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేఐహెచ్ కార్యకర్తలు షేక్ అబ్దుల్ సమద్, షేక్ యూసుఫద్దీన్ హబీబ్, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణ పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసిన ఎడవల్లి కృష్ణ



లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 9 - ప్రభాతవార్త: నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల మండల అధ్యక్షుడు సకినాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యుడు ఎడవల్లి కృష్ణ పాల్గొన్నారు. రేగళ్ల పొలిమేర నుంచి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బాణసంచాతో యువత ఉవ్వెత్తున ఎగిపిడే ఉరకలతో ఎడవల్లికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎడవల్లి కృష్ణ 20 కేజీల కేక్ కట్ చేశారు. కేసీఆర్‌ని ఎదిరించే ధీరుడు, వీరుడు కేవలం రేవంత్‌రెడ్డి అన్నే అని అన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేగళ్ల యువత ఓబీసీ అధ్యక్షుడు బొబ్బిశెట్టి వీరబాబు, దొడ్డా శేషి కిరణ్, బొల్లం ఉదయ్‌కుమార్, ఎగ్గడి సాగర్, కంటెం సాయి కుమార్, కంటెం వినయ్, డి.సాయి, యాకూబ్, డీకొండ ఆనంద్, రావుల రాము, ఇరుకుల సునీల్, చిట్లూరి శ్రావణ్‌కుమార్, రమణయ్య, బొర్రి సంతోష్, బింగ్గి కమల్, ఇరుకుల దుర్గారావు, బుచ్చిబాబు పాల్గొన్నారు.






## జోనల్ అండర్ 16 బాలబాలికల క్రికెట్ జట్టు ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 9 - ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం జోనల్ అండర్ 16 బాలురు, బాలికల జట్టు ఎంపికలను ఈ నెల 13వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి వెంకట్, కో ఆర్డినేటర్ మసూద్‌పాషాలు తెలిపారు. ఈ ఎంపికలకు కొత్తగూడెం జోనల్ తరపున ఖదీర్ సహకారం అందిస్తారని, ఈ ఎంపికలు జిల్లా క్రికెట్ టీమ్ మేనేజర్ ఎండీ ఫారక్, జిల్లా కోచ్ వీణ, తురబ్ ఆలీ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు.

## గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 9 - ప్రభాతవార్త: మండలకేంద్రంలోని శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఖాళీగా ఉన్న గెస్ట్ లెక్చరర్ పోస్టును భర్కీత చేసేందుకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజిక్స్‌లో లెక్చరర్ పోస్టు ఖాళీగా ఉందని, సంబంధిత సబ్జెక్టు పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు అయితే 50 శాతం మార్కులు చాలని అన్నారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు అన్ని ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

## హెల్త్ కిట్లు పంపిణీ చేసిన కౌన్సిలర్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ప్రజలకు హెల్త్ కిట్లను కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి అందించారు. రోజురోజుకు మారుతున్న వాతావరణ దృష్ట్యా ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. అదే విధంగా డాక్టర్ సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏఎన్ఎం అనురాధ, ప్రశాంతి పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తపై అవగాహన

కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 - ప్రభాతవార్త:



అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో న్యూ గొల్లగూడెంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో ఇంటిఇంటికి తిరుగుతూ తడి పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ కూడా తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని, తడి చెత్త ఎరువుగా మారుతుందని, పొడి చెత్త మరలా ఉపయోగపడుతుందని, వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ లక్ష్మణ్, వార్డు ఆర్‌పీ, ఆశాలు పాల్గొన్నారు.

# 'ఆసరా'..ఆలస్యం !

## సకాలంలో అందని పింఛన్



**వృద్ధులు దివ్యాంగుల అవస్థలు**

**ప్రతి నెలా ఇదే పరిస్థితి**

**నిధుల విడుదలలో తీవ్ర జాప్యం**

**నిరీక్షణలో లబ్దిదారులు**

**పట్టించుకోని సంబంధితశాఖ అధికారులు**

కరకగూడెం,ప్రభాతవార్త:
కొన్ని నెలలుగా ఆసరా పించన్ల పంపిణీలో అలస్యం నెలకొంటుంది.ప్రతి నెల మొదటి వారంలోనే రావాల్సిన ఆసరా పింఛన్లు నెల చివరికైనా రావడం లేదు.పండుటాకులు ప్రతినెలా ప్రదక్షిణలు,పడిగాపులు తప్పడం లేదు. వాస్తవానికి ఏ అధారం లేనివారికి సకాలంలో దక్కాల్సిన ఆసరా పింఛన్ ఆలస్యమవుతోంది. ఒకటి కాదు, రెండు కాదు ప్రతి నెల పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతుందని పింఛన్ దారులు ఆవేధన చెందుతున్నారు. గతంలోనూ వరుసగా మూడు నాలుగు నెలలపాటు లబ్దిదారులు పింఛన్ సొమ్ముకు నోచుకోని పరిస్థితులు లేక పోలేదు, ఒక నిర్దిష్ట సమయమంటూ లేక పోవడంతో పింఛన్‌దారులు అయోమయంలో పడుతున్నారు.ఎప్పుడిస్తారో తెలియని సంకటస్థితిలో చిక్కుకున్నారు.అక్టోబర్ నెలకు సంబందించిన పింఛన్ సొమ్ము ఇంకా అందలేదు.నిధులు విడుదల కావడానికి ఇంకా ఎన్నిరోజులు పడుతుందో అధికారులు కూడా చెప్పలేక పోతున్నారు.ప్రధానంగా వృద్దులు, వితంతువులు, వంటరి మహిళలు కేవలం పింఛన్ సొమ్ముపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇంతటి కీలకమైన పింఛన్ సొమ్ము సకాలంలో అందితేనే వారు తమ అవసరాలు తీర్చుకుంటారు. ఇది జరగక పోవడంతో అప్పు తెచ్చుకొని పూట గడిపే దుస్థితి నెలకొంది.

**నిర్లక్ష్యం తగదు**

**శిరిశెట్టి కమలాకర్ టీడీపీ మండల అధ్యక్షుడు**



ఆసరా పింఛన్లు అంద జేయడంలో నిర్లక్ష్యం తగదు ప్రతీ సారి ఇదే పరిస్థితి ఎందుకు ఆలస్యం చేస్తు న్నారని అ డ ి గి త ే పటించుకునే వారే కరువయ్యారు. స కాలంలో ఇస్తే వారి అవసరాలు తీర్చు కుంటారు.లేకుంటే అప్పు చేయక తప్పడం లేదు.ప్రభుత్వం స్పదించి అక్టోబర్.నవంబర్ రెండునెలల పింఛన్‌ను వెంటనే ఖాతాలోజమ చేయాలి.

**ఎప్పుడూ ఆలస్యమే**

**కొమరం బాలయ్య వీరాపురం గ్రామం**



న ర ్కా ర ం పింఛన్ల సొమ్ము పెంచింది కానీ మాకు తృప్తి లేకుండా చేస్తుంది.గతంలో పింఛన్ సొమ్ముకు ఎన్నడు ఆలస్యం కాలేదు,ఇప్పుడు సొమ్ము పెంచినా అవసరానికి మాత్రం ఇవ్వడం లేదు.వయసు పైబడ్డాక పిల్లలను అడగాలంటే ఇబ్బంది పడు తున్నాం పిం ఛనైనా వస్తుందని అనుకుంటే అదీ లేదు డబ్బులు ఎప్పుడు వ స్తాయో తెలవదు. అధికారులు వెం టనే సొమ్ము ఖాతాలో జ మచేయాలి

**అప్పు చేయాల్సి వస్తుంది**

**కొమరం బాయక్క మద్దెలగూడెం గ్రామం**



నా వయస్సు 7 0 న ం వ త్స రాలు సనికి వెళ్లలేను ప్రతి నెల స కా ల ం లో పింఛన్ ఇవ్వక పోవడం వల్ల అ వ స ా రా ల నిమిత్తం అప్పు చేస్తున్నాం రూ.2 వేలకోసం కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నాం ఆసుపత్రికి పోదామంటే నాదగ్గర చిల్లిగవ్వకూడ లేదు ఎవరినైనా అప్పు అడుగుదామంటే ఎవరిస్తరు బిడ్డా ప్రభుత్వం లేటు చేయకుండా పింఛన్లు ఇస్తే మాలాంటి వృద్దులకు ఇబ్బంది ఉండదు.

## జిల్లాలో మొత్తం 8,98,409 మంది ఓటర్లు

**- ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటించిన కలెక్టర్**

కొత్తగూడెం, నవబర్ 9 – ప్రభాతవార్త:



జిల్లాలో మొత్తం 8,98,409 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఓటరు ముసాయిదా జాబితాను ఆయన ప్రకటించారు. జిల్లాలో 4,39,769 మంది పురుషులు, 4,58,612 మంది మహిళలు, 28 మంది థర్డ్ జెండర్స్, 42 మంది ఎన్ఆర్ఐలు, సర్వీస్ ఓటర్లు 729 మంది మొత్తం కలిపి 8,98,409 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఓటరు ముసాయిదాలో అభ్యంతరాలపై ఓటరు ధరఖాస్తు చేసేందుకు ఈ నెల 26, 27 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందని, ఓటర్లు జాబితాను పరిశీలన చేసుకోవాలని ఏమైనా తప్పులున్నా నిర్ణీత ప్రొఫార్మాలో ధరఖాస్తు చేయాలని చెప్పారు. అలాగే డిసెంబర్ 10, 11 తేదీల్లో కూడా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందని, ఓటరు జాబితా సరిచూసుకోవాలని ఆయన సూచించారు. సహాయ ఎన్నికల అధికారులు, బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను డిసెంబర్ 26వ తేదీ వరకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు., తదుపరి తుది ఓటరు జాబితాను జనవరి 5వ తేదీన ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా పరిశీలనకు అన్ని రాజకీయ పార్టీలకు అందజేసినట్లు ఆయన వివరించారు.

## మండలాల్లో ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పర్యటించాలి

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్9ః



పినపాక నియోజకవర్గంలోని అన్ని మండాల్లో టీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులతో కలిసి పర్యటించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం "ప్రభాతవార్త"తో ప్రత్యేకంగా మట్లాడారు. ఆయా మండలాల్లో పర్యటిస్తూ పార్టీకి అనుబంధంగా ఉండే వారు ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతున్నట్లయితే వారి నివాసాలకు వెళ్లి పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకుని భరోసా కల్పించాలన్నారు. ఆసుపత్రిల్లో ఆఫరేషన్ చేసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారి మెడికల్ బిల్లులను తీసుకుని సీఎం రిలీఫ్‌ఫండ్‌కు ధరఖాస్తులు చేసుకునేలా సూచించాలన్నారు. ఇందుకోసం ధరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.




## సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌కు ఎంపికైన శివలక్ష్మణ్‌కు సన్మానం

కొత్తగూడెం, నవంబర్ 9 – ప్రభాతవార్త:
ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన మోదుగు శివలక్ష్మణ్‌ను బుధవారం ఎస్‌వోటు చీఫ్ సెక్యూరిటీ వేణుమాధవ్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్‌హుస్సేన్‌లు అభినందించారు. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ స్వామి, జమేదార్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా శంకుస్థాపన




పాల్వంచ, నవంబర్ 9 – ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాలను జంటనగరాలుగా తీర్చిదిద్దడమే తన ధ్యేయం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నెహ్రూనగర్, వికలాంగుల కాలనీ, రాతిచెరువు కట్టలో రూ.72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, కొత్వాల శ్రీనివాసరావు, కమిషనర్ శ్రీకాంత్, డీఈ మురళి, బరపటి వాసుదేవరావు, మడివి సరస్వతి, కిలారు నాగేశ్వరరావు, రాంబాబు, మంతపురి రాజు గౌడ్, శ్రీరాంమూర్తి, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## 25న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 9 – ప్రభాతవార్త:
నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విఫలంపై విద్యార్థి, యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు యువజన, విద్యార్థి సమాఖ్యల జిల్లా కార్యదర్శులు నాగుల్‌మీరా, ఫమీం, బోయిన విజయకుమార్‌లు తలెఇపారు. బుధవారం ఛలో పార్లమెంట్ ప్రచార వాల్‌పోస్టర్లను స్థానిక శేషగిరిభవన్‌లో విడుదల చేశారు. జాతీయ విద్యావిధానం 2020ను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.

# పంచాయతీలో కుమారుడు ఆదిపత్యంపై చర్యలు తీసుకోవాలి

**-తల్లి సర్పంచు..తనయుడి పెత్తనం**

**-పాలకవర్గాన్ని ఇబ్బందులు పెడుతున్న కార్యదర్శి**

**-కులం పేరుతో దూషించారని ఆరోపణలు**

**-అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలికి ఫిర్యాదు**

**రఘునాథపాలెం,నవంబర్ 9 ప్రభాతవార్త:**
ప్రజలచేత ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ సర్పంచ్ విధుల్లో కుమారుడి ఆదిపత్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన సారాంశ వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం కామంచికల్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మేదరమెట్ల వెంకటరమణ గతంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొంది గ్రామంలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ తన విధుల్లో కర్తవ్యాన్ని నెరవేరుస్తున్నారు. పంచాయతీ సమావేశంలో ఆమె కుమారుడు తల్లికి ఉన్న సర్పంచ్ పదవిని దృష్టిలో పెట్టుకొని తనయుడు పెత్తనం చెలాయిస్తున్నాడని పలువురు వార్డు సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ



పంచాయతీ పాలకవర్గ సమావేశం సెప్టెంబర్ 6వ తేదీన జరుగుతుందని నోటీసులు జారీ చేసి తాను సమయానికి వెళ్లి సమావేశంలో పాల్గొనటానికి ప్రయత్నించగా సమావేశం ముగిసిందని ఏకపక్ష నిర్ణయంగా పాలకవర్గాన్ని కార్యదర్శి సైతం ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. మెజార్టీ సభ్యుల తీర్మానం లేకుండా ఎలా చేశారని పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నిస్తే తిరిగి కార్యదర్శి సర్పంచ్ కుమారుడిని అడగాలని చెప్పిన తీరును చూస్తుంటే అసలు ఈ పంచాయతీలో సర్పంచ్ బదులు కొడుకు పెత్తనం ఏమిటని, బాధ్యత కలిగిన కార్యదర్శి కూడా వితండ వైఖరి అవలంభిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి ఈ నెల 7వ తేదీన పాలకవర్గ సమావేశంలో వీది దీపాల సమస్యలపై సర్పంచ్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన క్రమంలో ఆమె కుమారుడు శ్రీనివాసరావు తన అనుచరులతో సమావేశ మందిరంలోకి చొచ్చుకొని వచ్చి పాత తీర్మానాలపై సంతకాలు పెట్టాలని ఒత్తిడి చేయడం ఎంత వరకు సబబు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ కుమారుడు తాను చెప్పినట్లు తీర్మానం చేయాలని బెదిరించడం ఇదేమిటని ప్రశ్నించిన కార్యదర్శి కూడా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని ఆరోపించారు. ఇదిలా ఉండగా గంద్ర లక్ష్మిని కులం పేరుతో దూషించి తాము ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెట్టాలని, మిగతా వార్డు మెంబర్లపై సర్పంచ్ కుమారుడు శ్రీనివాసరావు అనుచరులు దాడి చేశారని ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి రాంబాబు జమా ఖర్చులకు సంబంధించిన వివరాలు పంచాయతీ పాలన లోపాలను అడిగినందుకు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ పాలకవర్గ సభ్యుల హక్కులకు భంగం కలిగిస్తూ కులం పేరుతో దూషించిన శ్రీనివాసరావు, కార్యదర్శి రాంబాబులపై చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు రాధ, ఉపేందర్‌రావు, లక్ష్మి, ఉప్పమ్మ, ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.




## నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన

**ప్రభాతవార్త నవంబర్ 9, ఖమ్మం:**



టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా పెనుబల్లి మండలంలోని గణేశ్‌పాడు గ్రామంలో జరిగే అయ్యప్ప పడిపూజలో, కల్లూరు మండలంలోని కల్లూరు పట్టణంలో జరిగే అయ్యప్ప పడిపూజలో పాల్గొంటారన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్‌రెడ్డి కోరారు.

## టీఎన్జీవో నేత అప్జల్ హసన్ ఔదార్యం

**అనారోగ్యంతో ఉన్న**

**జర్నలిస్టుకు ఆర్థిక సాయం**

**ఖమ్మం, నవంబర్ 9, ప్రభాతవార్త :**



అనారోగ్యంతో బాధపడుతున్న ఓ జర్నలిస్టుకు రూ. 10వేల ఆర్థిక సాయం చేసి టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్కె అప్జల్ హసన్ ఔదార్యం చాటుకున్నారు. ఖమ్మం నగరానికి చెందిన పేరబోయిన తిరుపతిరావు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వైద్యులు ఆయనకు ఆపరేషన్ అవసరం అని చెప్పడంతో ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని టీయుడబ్ల్యుజే జిల్లా నాయకత్వం పలువురు ప్రముఖుల దృష్టికి తీసుకెళ్ళింది. టీఎన్జీవో సంఘం జిల్లా అద్యక్షులు అప్జల్ హసన్ మానవతా హృదయంతో స్పందించి ఆర్థిక సాయం అందించడానికి ముందుకు వచ్చారు. బుధవారం ఖానాపురంలోని బాధిత జర్నలిస్ట్ తిరుపతిరావు ఇంటికి వెళ్ళి ఈ ఆర్థిక సాయాన్ని అందజేసి, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చి తొందరలోనే కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్లుజె జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్, సహాయ కార్యదర్శి వెన్నబోయిన సాంబశివరావు, చిర్రా రవి, షమీర్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి పోలవరం ముంపు ప్రాంతాల సర్వే

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని గోదావరి ముంపు వరద బాధిత ప్రాంతాలను బుధవారం నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. స్థానిక సర్పంచ్ సిరిపురం స్వప్న, లాయర్ భజన సతీష్ వార్డు సభ్యులు దేగల ధర్మయ్య, గ్రామస్తులు రవి, సరిపురం ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో తెలంగాణ శాఖ అధికారులతో కలిసి ప్రాంతాలను పరిశీలించారు. గోదావరి వరదలపై అలుముకున్న నీలినీడలు నిగ్గుతేల్చేందుకు, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వలన కలిగే ముంపు ప్రభావం ఎంతమేరకు ఉందని అంచనావేసేందుకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ సిడబ్ల్యూసి అలాగే ఉమ్మడి రాష్ట్రాల నీటిపారుదల శాఖ నిపుణులు, అధికారులు ఆధ్వర్యంలో ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలైన బూర్గంపహాడ్ పరిసర ప్రాంతాలపై నేటి నుండి సర్వే చేయనున్నారు. ఈ ఏడాది జులై, ఆగష్టులో మునుపెన్నడూ లేని విధంగా భారీగా వరదలు రావడం, రోజులు కొద్ది ప్రజలు నీళ్ళలోనే ఉండటం వలన ప్రాజెక్టు నిర్మాణంలోనే ఈ తరహాలో ఉంటే భవిష్యత్తులో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ముంపు బాధితుల పరిస్థితిపై అధ్యయనం చేసేందుకు నిపుణులు, అధికారుల నేతృత్వంలో ఉమ్మడి రాష్ట్రాల బాధితుల స్థితిగతులపై సర్వే చేయనున్నారు.

# ఓటు చాలా అమూల్యమైనది

**ఖమ్మం,నవంబర్ 9 ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా అమూల్యమైనదని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు, ఆవశ్యతకపై ఏర్పఆటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. యువ ఓటర్లను ఉద్ధేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలన్నారు.ఓటరు హెల్ప్ డెస్క్, ఆన్‌లైన్ ద్వారా ఓటరు నమోదు అయ్యే సౌలభ్యం ఉందని, సంబంధిత యాప్‌లలో, వెబ్‌సైట్ ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు



చేసుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.పద్మావతి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శారధ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# రేషన్‌కార్డుల దరఖాస్తులు పరిశీలించాలి



**కార్పొరేషన్,నవంబర్ 9 ప్రభాతవార్త:**
ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలని, రేషన్‌కార్డుల్లో పేర్లు తొలగింపు అంశాన్ని పరిశీలించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, ఖమ్మం నగర సమితి కార్యదర్శి షేక్ జానిమియా ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సిపిఐ ఖమ్మం నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా ఆర్డీవో కార్యాలయ సూపరిటెండెంట్ కె.శ్రీనివాసరావుకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏండ్లు గడుస్తున్నా కుటుంబ సభ్యుల ఫోటో గుర్తింపు రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు చేసుకున్న దరఖాస్తులన్ని అధికారుల వద్ద ఆన్‌లైన్ పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే దరఖాస్తులన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు రావుల హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు జ్వాల నర్సింహారావు, నగర సమితి సభ్యులు దాసరి రాము, 14వ డివిజన్ సిపిఐ కార్యదర్శి ప్రతానపు రామనాథం, 15వ డివిజన్ సిపిఐ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి గుడి వద్ద మహా అన్నదానం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
కార్తీక మాసం సందర్భంగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని కోలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ సన్నిధిలో బుధవారం సాయంత్రం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు కార్తీకమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**మణుగూరు ప్రథమ శ్రేణి**

**జ్యుడిషియల్ మెజిస్ట్రేట్**

**వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్9:*

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ముఖ్యమంగా విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మణుగూరు కోర్టు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం ఎస్టీ గురుకులం బాలికల కళాశాలలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. రాజ్యాంగంలో



పొందుపరిచిన హక్కులతోపాటు విధులను కూడా బాధ్యతతో నిర్వహించాలన్నారు. కళాశాల లేదా ఇతర ప్రాంతాల్లో ఎవరైనా మహిళలు, యువతులు, బాలికల పట్ల అసభ్య కరంగా ప్రవర్తిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. 18 ఏండ్ల లోపు బాలికలపై హత్యాచారి వేధింపులు చేసినట్లయితే వారిపై పోక్సో కేసులు నమోదు చేస్తారని తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే విధానం, ఎఫ్ఐఆర్‌లపై న్యాయ వాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు కుర్మ విజయరావు, న్యాయవాదులు కవిత, రాంమ్మోహన్‌చారి, భాస్కర్, సర్వేశ్వరరావు, వాసవి, శ్రీనివాసరావు, సూర్యం, వెంకటరత్నం, ఎంఈవో వీరస్వామి, ప్రిన్సిపల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శిధిలావస్థలో పాఠశాల,అంగన్‌వాడీ భవనాలు

*అశ్వాపురం,నవంబర్09,ప్రభాతవార్త.*



మన ఊరు-మన బడి కార్యక్రమంలో తమ పాఠశాలను చేర్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని చింతిర్యాల పంచాయితీలోని కట్టంవారిగూడెం ఎంపీయుపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు,విద్యార్థులు,గ్రామస్తులు కోరుతున్నారు.కట్టంవారిగూడెం,మంగలచెలక రెండు గ్రామాలకు కలిపి ఒకేచోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రం వున్నాయని,రెండింటిలో 55మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో కనీస వసతులు లేక పిల్లలు నానా అవస్థలు పడుతున్నారని, రెండు భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయని,వర్షం పడితే కురుస్తున్నాయని, కింద కూర్చోవడానికి కూడా ఫ్లోర్ సరిగాలేదని,ప్రహరీ లేకపోవడంతో విషసర్పాలు,కీటకాలు భవనాల సమీపంలోకి రావడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు, పాఠశాల ఆవరణలో ఇంకుడుగుంతలు తవ్వి వదిలివేయడంతో, గుంతలమయంగా మారిందని,వంటషెడ్డు అంతంతమాత్రంగానే వుందని,ఒకే టాయ్‌లెట్ వుండటంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇటీవల ప్రహరీ నిర్మిస్తామని ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు ప్రారంభించలేదని తెలిపారు.పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రం స్థితిగతులపై పలుమార్లు ప్రజాప్రతినిధులకు,విద్యాశాఖాధికారులకు విన్నవించినా ఫలితం శూన్యమన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి తమ పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రాన్ని అధునీకరించి,కనీస వసతులు కల్పించాలని గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.



## సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తేవాలి

**మణుగూరు ఏరియా ఎస్వోటూ**

**జీఎం డి.లలిత్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్9:*



సింగరేణి క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో తమ ప్రతిభను చాటి సింగరేణి సంస్థకు కీర్తి ప్రతిష్టలు తేవాలని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ ఆధ్వర్యంలో మణుగూరు, ఇల్లందు ఏరియాల్లో నిర్వహించిన కబడ్డీ, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణి ఉద్యోగ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ క్రీడా స్ఫూర్తితో అద్భుతమైన క్రీడా నైపుణ్యం ప్రదర్శిస్తూ కంపెనీ స్థాయిలోనే కాక కోల్ ఇండియా స్థాయిలో విజయ బావుట ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, పర్సనల్ ఆఫీసర్ వి.రామేశ్వరరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్9:*



బీటీపీఎస్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చీఫ్ ఇంజనీయర్ బి.బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. రామకృష్ణ, రాము, శ్రీను, సిద్దు, గౌతమీ, రోస్ని, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాస్థలంపై వివాదం

**-పనులు పూర్తి అయిన సమయంలో**

**దౌర్జన్యంగా ప్రైవేటు వ్యక్తుల షెడ్డు నిర్మాణాలు**

**-నిర్మాణాలు తొలగించాలని పర్ణశాల**

**సర్పంచ్ వరలక్ష్మీ వేడుకోలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండలంలోని పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సీతానగరం గ్రామంలో సర్వే నెంబర్ 14లో ప్రభుత్వం అధికారులు తెలంగాణ క్రీడామైదానం ఏర్పాటు చేసుకొనుటకు పంచినామా నిర్వహించి ఒక ఎకరం స్థలాన్ని కేటాయించారు. అట్టి స్థలంలో పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్



తెల్లం వరలక్ష్మీ, సిబ్బంది క్రీడామైదానం నిర్మాణాన్ని చేపట్టారు. క్రీడామైదాన నిర్మాణం పూర్తి కావస్తున్న తరుణంలో ఆ స్థలం నాదేనంటూ ఒక ప్రభుత్వ ఉద్యోగి అధికారులపై ఒత్తిడి తీసుకురాగా ఆ స్థలాన్ని ఆ ప్రైవేటు వ్యక్తికి అప్పగించి క్రీడామైదానానికి మరొక స్థలాన్ని కేటాయిస్తామని అధికారులు చెప్తున్నారని పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఆరోపించారు. క్రీడామైదానం పూర్తి కావస్తున్న ఆ భూమిలో ప్రభుత్వ ఉద్యోగి కొంతమంది వ్యక్తులతో బుధవారం షెడ్డు నిర్మాణాన్ని చేపట్టారని, ఆ నిర్మాణాలను తొలగించాలని సర్పంచ్ వరలక్ష్మి వేడుకుంటున్నారు. ప్రైవేటు వ్యక్తికి ఎటువంటి హక్కులు ఆ భూమిలో లేవని, అది ప్రభుత్వ స్థలం అని గుర్తించిన అధికారులు క్రీడామైదాన నిర్మాణానికి అనుమతి ఇచ్చిన తరువాతే నిర్మాణ పనులు చేపట్టామని మధ్యంతరంగా అట్టి భూమిని ప్రైవేటు వ్యక్తికి అప్పగించే చర్యలు మానుకోవాలని ఆమె అధికారులను వేడుకుంటున్నారు. ఈ భూమి కేటాయింపు విషయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దృష్టికి కూడా తీసుకువెళ్ళామని, ఆ స్థలంలో క్రీడామైదానాన్ని నిర్మించుకోవచ్చని కలెక్టర్ తమకు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ విలేకర్లకు తెలిపారు. ఈ భూమిపై ఎటువంటి కాగితాలు లేకుండా ప్రైవేటు వ్యక్తులు దౌర్జన్యంగా షెడ్ నిర్మించడం చట్ట వ్యతిరేకమని ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పర్ణశాల గ్రామపంచాయతీకి ఆ క్రీడామైదానం చెందేలా చర్యలు చేపట్టాలని పర్ణశాల సర్పంచ్ విన్నవించుకుంటున్నారు.

# నిరుపేదల కన్నీళ్లు తుడిచే విధంగా ట్రస్టు సేవలు

**నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి ట్రస్టు**

**ఛైర్మన్ ఎన్.విజయభాస్కర్‌రెడ్డి**

**అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో**

**నూతన వస్త్రాల పంపిణీ**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్9:*



నిరుపేదలతో పాటు కష్టాల్లో ఉన్న వారికి కన్నీళ్లు తుడిచే విధంగా నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి ట్రస్టు సేవలు నిర్వహించడం జరుగుతుందని ఆ ట్రస్టు ఛైర్మన్ ఎన్.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం నాసిరెడ్డి వినయ్‌కుమార్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తన కుమారుడు వినయ్‌కుమార్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మణుగూరు పట్టణంలోని అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో వృద్దులకు నూతన వస్త్రాలు అందజేశారు. అనంతరం సహపంక్తి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మ బద్ధంగా జీవించి మానవ జన్మకు సార్థకత చేకూర్చుకోవాలని అన్నారు. మారుమూల గ్రామాల్లో తమ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు కష్టాల్లో ఉన్న పేదలకు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అందులో భాగంగానే వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్దులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అంటూ వృద్ధాశ్రమంలో తారా ప్రసాద్ కుటుంబ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సానికొమ్ము వెంకటరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కురి నర్సింహారావు, అప్పారావు, సాయి, రాంబాబు, భార్గవ్ ఆటో మొబైల్స్ హీరో షోరూం సిబ్బంది రమేష్, కోటేశ్వరి, క్రాంతి, శ్రవంతి, సతీష్, శ్రీను, ప్రసాద్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



# 24 నుంచి ఇల్లెందులో సైన్స్ ఫేయిర్ : డీఈవో

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఈనెల 24,25,26 తేదీలో ఇల్లెందు పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ తెలిపారు. బుధవారం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరోనా వల్ల గత రెండేళ్లుగా సైన్స్ ఫెయిర్ నిర్వహించలేక పోవడం జరిగిందని తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ ప్రత్యేక పద్ధతిలో విద్యార్థులు ఎక్కువ మంది పాల్గొనేలా పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఆశ్రమ, ఐటీడీఏ, ప్రవేటు పాఠశాలల విద్యార్థులం దరూ భాగస్వాములు అవుతారని తెలిపారు. సైన్స్ ఫెయిర్ ద్వారా పిల్లలలో సైన్స్ పట్ల ఆసక్తి తెలిపేందుకు జరుగుతుందన్నారు. గుండాల వంటి మారుమూల గ్రామాల్లోని విద్యార్థులు కూడా సైన్స్ ఫెయిర్‌కు వచ్చేలా కలెక్టర్‌తో చర్చించి బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్‌కు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శన్ అనే నామకరణం చేసినట్లు వెల్లడించారు. 6 నుంచి 8 వరకు జూనియర్, 9 నుంచి 12 తరగతుల వరకు సీనియర్, ఐటీడీఏ స్పెషల్ విభాగాలతో సైన్స్ ఫెయిర్ నిర్వహించ



నున్నామన్నారు. గత సైన్స్ ఫెయిర్‌లో కేవలం విద్యార్థులు మాత్రమే పాల్గొనే వారని, ప్రస్తుతం ఉపాధ్యాయులను కూడా పాల్గొంటారని తెలిపారు. ఇల్లెందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు సైన్స్ ఫెయిర్ నిర్వహించామని, పినపాక, భద్రాచలంలతో పాటు వచ్చే ఏడాది అశ్వారావుపేటలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ కొరకు వచ్చే విద్యార్థులకు మూడు రోజుల పాటు హరిప్రియ ఫౌండేషన్ ద్వారా భోజన వసతి, కొన్ని బహుమతులను ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతీ రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. అశ్వాపురం హెవీ వాటర్ ప్లాంట్, అశ్వారావుపేట వ్యవసాయ విశ్వవిద్యాలయం, సింగరేణి మైనింగ్ కళాశాలల నుంచి ప్రొఫెసర్లతో పాటు, శాస్త్రవేత్తలను పలిచి సైన్స్‌పై ఇంకా ఏ విధంగా అభివృద్ధి చేయాలో వారితో వివరించడం జరుగుతుందన్నారు. ఈనెల 15న జిల్లా లెవల్



కమిటీతో జిల్లా కలెక్టర్ సైన్స్ ఫెయిర్‌పై సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్ధేశం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సైన్స్ ఫెయిర్‌కు ప్రజాప్రతినిధులు, అధికారులను ఆహ్వానించడంతో పాటు, సింగరేణి, మున్సిపల్ శాఖల సహాయ సహకారాలు కూడా తీసుకుంటామని తెలిపారు. ఈనెల సైన్స్ విద్యార్థులకు పండుగ అని స్పష్టం చేశారు. ఇల్లెందు సింగరేణి పాఠశాలలో అటల్ థింకింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో ప్రారంభించనున్నామన్నారు. సింగరేణి పాఠశాలలో అటల్ థింకింగ్ ల్యాబ్‌ను డీఈవో పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు, ఇల్లెందు ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు, సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో డైలీవేజ్ కార్మికుల నిరసన

ఇల్లెందు, ప్రభాతవార్త :

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీవేజ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఇల్లెందులోని ఏటీడీఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. సనప లక్ష్మయ్య మాట్లాడుతూ గిరిజన పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని కోరారు. పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కాలయాపన చేయకుండా వేతనాలు అందజేయాలన్నారు. దినతసరి కూలీలు, మృతి చెందితే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపి తమ శ్రమను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కల్తి రామకళ, లకావత్



మంగ, పూనెం కోటమ్మ, కల్యాణి, బుగ్గ రాధ, కోరం కృష్ణ, బీమనపల్లి రాజేశ్వరి, పాయం రామారావు, చాట్ల వెంకటలక్ష్మి, పిచ్చయ్య, రాంబాబు, ఉండం పద్మ, దనసరి సుజాత, శకుంతల పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ డ్రైవింగ్ శిక్షణ : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని నిరుద్యోగ యువతకు నెల రోజులపాటు ఉచిత హెచ్ఎంవీ డ్రైవింగ్ శిక్షణ ఇచ్చేందుకు యాజమాన్యం నిర్ణయించిందని ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంల౦ మాట్లాడుతూ తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ అనే సంస్థతో యాజమాన్యం ఒప్పందం చేసుకుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అశోక్ లేలాండ్ సంయుక్తంగా



నిర్వహిస్తున్న ఈ డ్రైవింగ్ ఇన్స్టిట్యూట్లో సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉచిత భోజన వసతితో నెల రోజుల పాటు హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం సింగరేణి సామాజిక బాధ్యత నిధుల కింద రూ.25 లక్షలు హెచ్చించిందన్నారు. ఈనెలలో 12 మంది ఇల్లెందు ప్రాంత నిరుద్యోగ, పీడీఎఫ్, పీఏఫ్ యువతకు శిక్షణ కోసం సిరిసిల్ల పంపుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని డ్రైవింగ్ రంగంలో స్థిరపడాలనుకునే వారికి ఇది సువర్ణ అవకాశమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం బండి వెంకటయ్య, ఏజీఎం గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, యూనియన్ ఉపాధ్యక్షులు రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమంలో అమరుల త్యాగాలు మరువలేనివి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

విప్లవోద్యమంలో అమరుల త్యాగాలు మరువలేనివని వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి ప్రజా వ్యతిరేక పాలనను కట్టడి చేసేందుకు నడింబిగించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ పట్టణ కార్యదర్శి రేస్.బోస్, ఇఫ్టూ నాయకులు యాకూబ్‌షావలి అన్నారు. బుధవారం పట్టణంలోని పగడాల వెంకన్న స్థూపం వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో వారు పాల్గొని అమరులకు నివాళులు అర్పించి మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ ప్రజలపై మోయలేని భారం మోపుతుందని పేర్కొన్నారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ బడాబాబులకు రెడ్‌కార్పెట్ పరుస్తూ పేదల రక్తాన్ని పీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు రాష్ట్రంలోనూ కేసీఆర్ పేదల భూములను లాక్కుంటూ ప్రభుత్వ భూములను విక్రయిస్తూ పేదల పొట్టకొడుతున్నారని దుయ్యబట్టారు. దేశం, రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనకు



వ్యతిరేకంగా ప్రజల రాజ్యం కోసం అమరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేవ్వర్లు, శేషయ్య, పాయం వెక్న, వెంకటమ్మ, సరిత, గురునాథం, వీరన్న, దుర్గారావు, గోపి, రామ్మూర్తి, సతీశ్, పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

### నూతన సేవా సెక్రటరీగా విజయసుందర్



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి సేవాసమితి ఇల్లెందు ఏరియా సెక్రటరీగా కె.విజయసుందర్‌తో పాటు 22 మంది సేవా సభ్యులను బుధవారం సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సేవా జాయింట్ సెక్రటరీగా ఎల్.సులక్షణలు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి అధ్యక్షురాలు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి మాట్లాడుతూ సభ్యులందరూ కలసికట్టుగా సింగరేణి నిర్వహించే ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు నిరుద్యోగ యువతకు సింగరేణి సేవా సమితి ద్వారా చేపడుతున్న మగ్గం, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల శిక్షణా తరగతులను తనిఖీ చేశారు. శిక్షణ బృందంతో నిరుద్యోగ యువతులు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకొని స్వయం ఉపాధి పొంది తమ కుటుంబాలను పోషించుకోవాలని అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటిపర్సనల్ సాయిస్వరూప్, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

### ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలి



టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :

ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని టేకులపల్లి ఎంపీడీవో దుద్దుకూరు బాలరాజు తెలిపారు. బుధవారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు, తావుర్యాతండా పంచాయతీల్లో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు హాజరు కావాలన్నారు. పంచాయతీల నర్సరీలకు మట్టితోలకాలు చేయాలని, ప్రతి ఒక్కరూ ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో కాలంగి శ్రీనివాస్, ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు సర్పంచి మాలోత్ సురేందర్, కార్యదర్శి అజయ్, క్షేత్ర సహాయకులు లకన్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు తీరిన తాగునీటి కష్టాలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు మండలం బాలాజీ నగర్ పంచాయతీ పరిధిలోని సంజయ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సరఫరా లేక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సమస్యను స్థానిక ఎంపీటీసీ, వైస్‌ఎంపీపీ దాస్యం ప్రమోద్ దృష్టికి తీసుకు వెళ్లగా ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్‌ల సహకారంతో సింగరేణి వారి సౌజన్యంతో తాగునీటి కనెక్షన్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం ప్రమోద్ మాట్లాడుతూ విద్యార్థులు తాగునీటి సమస్యతో పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సింగరేణి వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించారని అందుకు కృతజ్ఞతలను తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఘాజీ, వార్డు మెంబర్ రంజిత్, నిమ్మల రాములు, సెక్రటరీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌బంక్‌లో ఘరానా మోసం

**-‘ ౦ ’ ఫీడ్ చేయకుండానే కంటిన్యూ ... - అధికారుల పర్యవేక్షణ కరువు... నెలసరి మామూళ్లతో కాలయాపన**

## వరుసగా రెండవసారి అక్రమానికి పాల్పడిన వైనం

*దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :*

దొరికితేనే కదా దొంగ. దొరకకపోతే ... ఇంకేముంది దొరగారే..... వరుసగా రెండు సార్లు మోసాలకు పాల్పడిన ఇండియన్ ఆయిల్ బంక్ పై ఉన్నతాధికారులు కానీ, స్థానిక మండలస్థాయి అధికారులు గానీ ఎటువంటి చర్యలకు పూనుకోలేదం టేనే వినియోగదారులు అర్థం చేసుకోవాలి. మండల కేంద్రంలో ఉన్న ఇండియన్ ఆయిల్ బంక్‌లో బుదవారం ఉదయం ఓ వినియోగదారునికి పెట్రోలు పోయడంలో మోసం చేశారంటూ లబోదిబో మన్నాడు. నేను కరెక్ట్‌గానే పోశాను ... నీవే సరిచూసుకోలేదంటూ పైగా బంక్‌లో పనిచేస్తున్న వర్కర్ దబాయించడం మొదలు పెట్టాడు. తెలవిగా ఆలోచించిన వినియోగదారుడు మరలా ఒక ఖాళీ బాటిల్ తీసుకొని దానిలో మరలా అదే పైకంకు సరిపడా పెట్రోలు తీసుకున్నాడు. గతంలో వాహనంలో పోసిన పెట్రోలును కూడా బంక్‌లోనే వర్కర్ కళ్ళముందే మరొక బాటిల్‌లోకి డౌన్ చేశాడు. రెండింటికి ఎంతో వ్యత్యాసం ఉంది. పైగా వినియోగదారుడి వాహనంలో ఇంతకు ముందే అరలీటర్ పెట్రోలు ఉంది. అయినా వాహనం లో పోసిన పెట్రోలు తక్కువుగా ఉండటంతో వినియోగదారుడు ఆగ్రహానికి గురయ్యాడు. రెండు పెట్రోలు బాటిల్స్‌ను టేబుల్‌పై ఉంచి ఎందుకు ఇంతగా తేడా వచ్చిందని బంక్ వర్కర్లను నిలదీశాడు. మొదట బుకాయించిన వర్కర్, వినియోగదారుడి ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వలేక బ్రతిమాలడం మొదలుపెట్టాడు. దగ్గరలో ఉన్న సీనియర్ వర్కర్ వచ్చి జరిగిన విషయం






తెలుసుకొని బంక్ వర్కర్‌దే తప్పు అని, జరిగిందానికి క్షమించాలని కోరడంతో , వినియోగదారుడు సర్దుమణిగాడు. వినియోగదారుని ద్విచక్రవాహనంలో అర లీటర్ పెట్రోలు ఉండగానే మరొక 200రూపాయల పెట్రోలు కోసం బంక్‌కు వచ్చాడు. 200 రూపాయలకు పోశానని బంక్‌లో వర్కర్ డబ్బులు తీసుకున్నాడు. పంప్ పెట్టి వెంటనే తిరిగి తీసేయడంతో అనుమానం వచ్చింది. ఎందుకైనా మంచిదని, మరొక బాటిల్‌లో 200 రూపాయలకు పెట్రోలు పోయించాడు. దానికంటే ముందుగా పోసిన దానినికూడా సేమ్ బాటిల్ లోకి తీసి చూడగా దానిలో తక్కువుగా ఉంది.

**‘ 0 ’ ఫీడ్ చేయకుండానే కంటిన్యూ**

ప్రతి వినియోగదారునికి పెట్రోలు పోసే ముందుగా పంప్‌లో ‘0’ ఫీడ్ చేసిన తర్వాతనే కొలమానం ఖచ్చితంగా వస్తుంది. అటువంటిది వినియోగదారులు రద్దీగా ఉన్నప్పుడో లేక, వచ్చిన వినియోగదారుడు అమాయకంగా ఉన్నప్పుడో బంక్ వర్కర్లు కొన్ని జిమ్మిక్కులు చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతుంటారు. ఇవేమీ బంక్ యజమానులకు తెలుసా...? లేదా ..? అంటే తెలియకుండా జరగుతుందా...? అని వినియోగదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలా చేసిన దానిలో వచ్చిన అధిక ఆధాయాన్ని రోజు చివరిలో లేదా, వర్కర్ డ్యూటీలో నుండి మారే సమయంలో ఉన్న రీడింగ్ కు పోల్చి చూసుకొని ఎక్కువుగా ఉన్న పైకాన్ని అక్రమంగా ఆర్జిస్తుంటూరు.

**అధికారుల పర్యవేక్షణ కరువు... నెలసరి మామూళ్ళతో కాలయాపన:** బంక్ లపైన తూనికలు, కొలతలు అదికారులు, క్వాలిటీ కంట్రోలు అధికారులు, ఫైర్, పోలీస్ ,రెవిన్యూ ఇలా ప్రతి ఒక్కరికీ తనిఖీలు చేసే అధికారాలు ఉన్నాగానీ.. ఏ ఒక్కరోజు కూడా తనిఖీలు చేసిన పాపాన పోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇదే బంక్‌లో పెట్రోలు తక్కువుగా వస్తుందని వినియోగదారులు అనేక మార్లు వివాదాలు చేశారు. తాత్కాలికంగా చర్యలు తీసుకున్నారే తప్ప... పకడ్బందీగా చర్యలు లేవని వినియోగదారులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా బంక్‌లపై పర్యవేక్షణ ఉండాలని వినియోగదారులు కోరుతున్నారు.

# ఏజెన్సీలో నాణ్యమైన వైద్య సేవలు:జిల్లా కలెక్టర్

## పేటలో డయాలసిస్ సెంటర్ పనులు ప్రారంభం

*అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:*

ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణ శంకుస్థాపన పనులను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, డిసిహెచ్ఓ బాబులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఇటీవల స్తానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు అశ్వారావుపేట ఆరోగ్య కేంద్రంలో 8మంది నూతన వైద్యుల నియామకం జరిగిందని అన్నారు. అదే విధంగా ఇక్కడ గైనికాలజిస్టును





కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని, డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ ఆరోగ్య కేంద్రంలో మార్చురీ భవన నిర్మాణం, ప్రహరీ నిర్మాణంకు కూడా నిధుల ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. ఇక్కడ అత్యవసరం అయితే మెరుగైన వైద్యం కోసం ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్ తదితర ప్రాంతాలకు తరలించాల్సి వస్తుందని అటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల నిపుణులను ఇక్కడ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలో సేవలు అందించాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కృషిచేస్తున్నారని అన్నారు. ఇక్కడ ఈ రోజున డయాలసిస్ సెంటర్ భవన నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని త్వరలో ఆ సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, సర్పంచ్‌లు అట్టం రమ్య, నార్లపాటి సుమతి, సాధు జ్యోత్స్నబాయి, రాజశేఖర్, ఎంపిటిసిలు జయభారతి, భారతి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## I2వ రోజుకు చేరిన దినసరి కార్మికుల సమ్మె

*దమ్మపేట, నవంబర్ 9 ప్రభాతవార్త:*

ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి కార్మికులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా చేస్తున్న సమ్మె బుధవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. కాగా దినసరి కార్మికుల దీక్షకు ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ అనేక ఏళ్ళుగా పనిచేస్తున్న దినసరి ఉద్యోగులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. దినసరి కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారం రామ్‌దాస్, తెల్లం వీరబద్రం, కట్టం కృష్ణ, కోర్స వెంకటేష్ పాల్గొన్నారు.

## పెద్దవాగు ప్రాజెక్టులో రొయ్య పిల్లలు విడుదల

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పెదవాగు ప్రాజెక్టులో బుధవారం రొయ్య పిల్లలను వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మత్స్యశాఖ అధికారి వీరన్న సమీకృత మత్స్య అభివృద్ధి పథకం క్రింద 100శాతం రాయతీపై అందిస్తున్న మేలురకమైన 2,25,000 రొయ్య పిల్లలను ప్రాజెక్టులో వదిలారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారిని నాగమణి, సిబ్బంది, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.




## స్పందించిన మనసుకు చిరు సత్కారం



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:*

పాఠశాలలో విద్యార్థుల అవసరాన్ని గుర్తించి స్పందించిన మనసుకు బుధవారం చిరు సత్కారం చేశారు. మండలంలోని నారంవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం కోసం ఉపాధ్యాయుడు చల్లగుల్ల అప్పారావు అతని స్నేహితుడు అమెరికా నివాసి అయిన రాజన్ రాజును కోరారు. వెంటనే స్పందించిన ఆయన బోరును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గ్రామానికి వచ్చిన రాజన్‌రాజును పాఠశాలలో విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ బోరు పాఠశాలలో ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామస్థులు కూడా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీనివాస్‌రెడ్డి, హరనాద్, రమేష్, బుల్లెమ్మ, సుజాత పాల్గొన్నారు.

## పాఠశాలకు రిటైర్డ్ హెచ్ఎం కుర్చీలు వితరణ



*దమ్మపేట, నవంబర్ 9 ప్రభాతవార్త:*

నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి రిటైర్డ్ అయిన కె ప్రభుదాస్ పాఠశాలకు 45 కుర్చీలు, విద్యార్థులకు 45 వ్రైటింగ్ పాడ్స్‌ను బుదవారంఅందజేశారు. ఇక్కడ పాఠశాల వాతావరణం చాలా బాగుంటుందని, విద్యార్థులు మంచి ప్రవర్తనతో ఉంటారని ఉపాధ్యాయులందరూ తనకు ఎంతో సహాయ సహకారాలు అందించారని అన్నారు. పాఠశాల యాజమాన్యం ఆయను సత్కరించింది. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కీసరి లక్ష్మి, లంకా శ్రీనివాసరావు, రజని, ఉపేంద్రరెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ముజాయిద్ద్, పాషా పాల్గొన్నారు.

## బండిని పరామర్శించిన ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త:*



తెరాస పార్టీ మండల అధ్యక్షులు బండి పుల్లారావును స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుదవారం పరామర్శించారు. ఇటీవల బండి పుల్లారావు కంటికి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని స్వగ్రామం నారంవారిగూడెంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈక్రమంలో మెచ్చా ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మెచ్చా మండలంలోని గాండ్లగూడెం గ్రామంలో జరిగిన మాలోత్ మునిబాబు దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తెరాస నాయకులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఎంఇవో

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 9

మండల కేంద్రమైన కారేపల్లిలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖాధికారి బుధవారం సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో లోపించిన పారిశుధ్యం-అనే శీర్షికతో ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన ఎంఇవో పాఠశాల పరిసరాలను పరిశీలించడంతోపాటు ఉపాధ్యాయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసారు. ప్రదానంగా బాలికల టాయిలెట్స్ సంబందించి పారిశుద్య లోపం ఇతర అంశాలపై ఉపాధ్యాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సంబందించి నివేదికను జిల్లా విద్యాశాఖాధికారులకు పంపుతున్నట్లు ఎంఇఓ తెలిపారు. మూడునెలల క్రితమే పాఠశాలకు





సంబందించి విధుల నిర్వహణలో హెచ్ఎం నిర్లక్ష్యానికి సంబందించి నివేదికను అందజేసామన్నారు. కాగా పాఠశాల ఇంచార్జి బాద్యతలు నిర్వహించే క్రమంలో ఇద్దరు ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చామని అన్నారు. త్వరలోనే పాఠశాలకు సంబందించి నిర్వహణ భాద్యతలు వేరొకరికి అప్పగించేలా చర్యలు తీసుకుని పారిశుధ్య పనులను చేపడతామన్నారు మన ఊరు-మన బడి కార్యక్రమం కింద నిదులు మంజూరి అయ్యాయని వాటితో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రదానంగా పారిశుధ్యం అంశంపైనే ప్రత్యేక సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రధానోపాద్యాయునిపై జిల్లా విద్యాశాఖాధికారికి నివేదికను అందజేస్తున్నట్లు చెప్పారు. ఎంఇవోతోపాటు ఎంఐఎస కోఆరి ్డనేటర్ మోతీలాల్, సిఆర్‌పి ప్రమీల పాల్గొన్నారు.

# మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 9

నల్లతామర పురుగు ఉధృతిని నియంత్రించే క్రమంలో మిర్చి సాగుచేసిన రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సింగరేణి రెవిన్యూగ్రామాలలో బుదవారం రైతులు సాగుచేసిన మిర్చితోటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎవో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్తితుల్లో నల్లతామర పురుగు ఉధృతిని గమనించటం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మిర్చి



పంటను కాపాడుకునే క్రమంలో రైతులు యాజమాన్య పద్దతులు పాటించాలన్నారు. కలుపుమొక్కలు ప్రతా ్యమ్నాయంగా తామరపురుగుకు ఆవాసాలుగా పనిచేసే అవకాశం ఉన్నందున పంట పొలాల చుట్టూ,గట్లమీద కలుపు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా మొక్కలకు సరిపడా పొటాష్ ఎరువులను అందించాలని నత్రజని ఎరువుల వినియోగాన్ని నివారించాలన్నారు. పురుగు తీవ్రతను తగ్గించే క్రమంలో సామూహిక నివారణ కోసం నీలి జిగులు అట్టలను ఎకరాకు 50 చొప్పున పంట ఎత్తులో ఏర్పాటుచేయాలన్నారు. అదేవిదంగా రసాయనిక పురుగుమందులను పిచికారి చేయడంతోపాటు వేపగింజల కషాయం,వేప నూనెను పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# జీవనాధారం కల్పించాలని చిరు వ్యాపారుల ధర్నా

వైరా, నవంబర్09, ప్రభాతవార్త:

వైరా రింగు రోడ్డు సెంటర్‌లో తమకు వైరాలో ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఇరిగేషన్‌శాఖ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి చిరు వ్యాపారులకు అందించాలని చిరు వ్యాపారులు రాస్తారోకో నిర్వహించారు. మున్సిపాలిటీలో గత రెండు దశాబ్దాల కాలంగా ఇరిగేషన్‌శాఖ స్థలంలో చిరు వ్యాపారులు షాపులు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిరు వ్యాపారం నిర్మించుకున్న షాపులు తీసివేసి కాంప్లెక్స్ నిర్మించి చిరు వ్యాపారులకు అందిస్తామని హామీ ఇచ్చి షాపులు కూల్చివేశారని, కూల్చివేసిన స్థలంలో షాపులు నిర్మించకుండా సంవత్సరం



గడుస్తున్నా మున్సిపాల్ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా స్థలానికి బౌండరీగా గోడ కట్టేందుకు సిద్ధమవుతుండగా చిరు వ్యాపారులు అడ్డుకున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి చిరు వ్యాపారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సందర్భంగా సుమారు రెండు గంటలపాటు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. సంఘటనా స్థలానికి వైరా ఎస్సై వీరప్రసాద్ చేరుకొని బాధితులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యామాల గోపాలరావు, సిపిఎం నాయకులు బొంతు రాంబాబు, స్థానికులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# మానవత్వంతో దుర్గారావుకు సహాయం చేయండి

### -రూ.11వేలు ఆర్థిక సహాయం అందజేత -మార్పు స్వచ్ఛంద సంస్థ సహాయ కార్యదర్శి కోయ్యల అరుణ

వైరా, నవంబర్09, ప్రభాతవార్త:

మానవత్వంతో ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తూ సంతృప్తిగా జీవించడానికి ప్రయత్నం చేయాలని మార్పు స్వచ్ఛంద సంస్థ సహాయ కార్యదర్శి కోయ్యల అరుణ అన్నారు. బుధవారం విజయవాడలోని ప్రవీణ్ హాస్పిటల్ నందు గుండెపోటు, కిడ్నీ వ్యాధులకు చికిత్స పొందుతున్న మధిర వాస్తవ్యులు నంద్రు దుర్గారావు వైద్య ఖర్చుల నిమిత్తం మార్పు స్వచ్ఛంద సంస్థ ద్వారా రూ.11వేల ఆర్థిక సహాయాన్ని నంద్రు దుర్గారావు భార్య రత్తమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కోయ్యల అరుణ మాట్లాడుతూ నంద్రు దుర్గారావు(గురుస్వామి) వైద్యానికి రూ.5లక్షలు ఖర్చు అవుతాయని



డాక్టర్స్ తెలిపారని అన్నారు. రోజు కూలి చేసుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద నంద్రు దుర్గారావు కుటుంబానికి వైద్య ఖర్చులను భరించే స్తోమత లేదని అన్నారు. ధాతలు ఆర్థిక సహాయం చేసి తన భర్తను బ్రతికించాలని భార్య రత్తమ్మ వేడుకుంటుందని, ఆర్థిక సహాయం చేసే వారు ఈ నెంబర్‌కు 9052266268కు ఫోన్‌పే చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సహాయ కార్యదర్శి కోయ్యల అరుణ, సభ్యులు ఆవునూరి వెంకట్రావమ్మ, ఆవునూరి వెంకటరమణ, నంద్రు రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఫ్యాసిజాన్ని అడ్డుకోవాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యం




కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 9

మతోన్మాద ప్యాసిజాన్ని అడ్డుకోవడం కమ్యూనిస్టులతోనే సాధ్యపడుతుందని సిపిఐ(ఎంఎల -ప్రజాపంథా) ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ అన్నారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో మాదారం కమిటి పర్యవేక్షణలో బుధవారం పార్టీ జెండాను ఆవిష్కరించి సబ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిష్టు పార్టీ కుట్ర కేసుల్ని,నిర్బంధాన్ని అణిచివేతను ఎదుర్కొంటూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న పార్టీలకు వ్యతిరేకంగా ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎస్‌వి రాకేష్, సూరపాక లక్ష్మీనర్సు, వేములపల్లి వీరన్న, బోగి భద్రయ్య, కోయిల శ్రీను,చీమల వెంకన్న పాల్గొన్నారు.

## ఏసు చూపిన బాటలో నడవాలి



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 9

సమాజంలో ఏసు క్రీస్తు చూపిన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని టిసిసి పాస్టర్ మధుసూధన్‌రావు, మోజీస్‌లు అన్నారు. సింగరేణి మండలం గేటుకారేపల్లిలో బుధవారం బేతస్త ప్రార్దనామందిరంలో పాస్టర్ జయరాజు ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫెలోషిప్ సాహవాస కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ సేవకులంతా కూడా ఐక్యంగా ఉండి ప్రభువైన ఏసుక్రీస్తు బాటలో నడవాలన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండటంతోపాటు సుఖశాంతులతో ఉండాలని ప్రార్దించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాస్టర ప్రసాదరావు, షాలేము, రాజు,జయరాజు, మోజెస్, జాషువా, రత్నరాజు, జాన్సన్, లివింగ్‌స్టన్, ఏసుదాసు, పేతూరు,థామస్,సిస్టర్ సుగుణప్రసాద్ పాల్గొన్నారు

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 9

సింగరేణి మండలం పోలంపల్లి పంచాయతీ ఎస్‌సి కాలనీకి చెందిన



దివ్యాంగులు రమేష్, భూపతిలకు వైరా ఎంఎల ఏ రాములునాయక్ చొరవతో బుధవారం బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్, హ్యాండ్ స్టిక్స్‌ను అందజేసారు. మండల తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన ్న,పోలంపల్లి శాఖ అధ్యక్షులు జర్పల టోనిలు దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్‌ఏ ఐసిడిఎస్‌పిడి సంధ్యారాణితోమాట్లాడి వారికి పరికరాలను అందజేసారు. ఈ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ఆసరా పెన్షన్ పంపిణీ చేస్తూ అండగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాంకిషోర్‌నాయక్, సీనీయర్ అసిసె ంటు రమ, ఓఎస్ చారి పాల్గొన్నారు.




# 18 ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి

*కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త*

18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ విద్యార్థినీ విద్యార్థులకు, యువతీ యువకులను కోరారు. కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు ప్రతి ఒక్కరికి ఎంతో అవసరం అని, ఎంతో విలువైందని, 18 సంవత్సరాలు నిండిన వారందరు నమోదుకు గ్రామాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉన్నారని, వారి వద్ద నుంచి దరఖాస్తులను తీసుకోవచ్చని తదుపరి పూర్తి చేసి



వారికి గానీ ఆన్‌లైన్‌లో కానీ నమోదు చేసుకోవచ్చని కోరారు. తమ పేరు బూత్ స్థాయి అధికారి వద్ద ఓటర్ల జాబితా సిద్దంగా ఉందని తమకు గాని తమకు సంబంధించిన బంధుమిత్రులకు గాని, ఓటర్ల జాబితాలో పేరు ఉందో లేదో చూసుకోవాలని కోరారు. తాజా ఓటర్ల జాబితా గ్రామాలలో బూతు స్థాయి అధికారుల వద్ద సిద్దంగా ఉందని పేర్కొన్నారు. యువత ఓటు నమోదుకు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఓటర్ల చేర్పులు, మార్పులకు డిసెంబర్ 26వ తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు. మండల పరిధిలోని 61 పోలింగ్ బూత్ స్థాయి అధికారులు సిద్దంగా ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఇంఛార్జి ప్రిన్సిపాల్ తిరుపతిరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అతహర్అలి, లెక్చరర్ దారా ప్రమీల, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఓటు నమోదు దరఖాస్తు పత్రాలను అర్హులైన వారికి అందజేశారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి రూ.పదివేల వితరణ



*కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుపట్లకు అమెరికాలో నివశిస్తున్న మహమ్మద్ అప్సర్ మోహిద్దీన్ పాఠశాలకు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు రూ. 10 వేలను డొనేషన్ చేశారు. ఆయన మాట్లాడు తూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు విశ్రాంత సోషల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రటరి మేకతొట్టి పుల్లయ్య ఉపాధ్యాయులను, సిబ్బందిని ఉన్నత లక్ష్యంతో నిబద్దతతో పనిచేయాలని కోరారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుసులూరి నాగేశ్వరరావు పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్సర్ మిత్ర బృందం పి. రామ్మోహన్, బాల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయు అమర్‌నాథ్, పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఉపాధి హామీ గ్రామసభలు



*కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని గ్రామపంచాయితీలలో 2022-23 సంవత్సరానికి గాను ఉపాధి హామీ గ్రామసభలు సర్పంచ్‌ల అధ్యక్షతన జరుగుతున్నాయి. పంట కాలువలు పూడికతీత, నర్సరీ పనులు ప్రారంభం, మొక్కలు నాటే కార్యక్రమం, మొక్కలు వేయు కార్యక్రమం, చెరువు గట్టుపై మొక్కలు వేసే కార్యక్రమం, గుట్టల వద్ద త్రవ్వకాల కార్యక్రమం, పశువుల షెడ్లు, గొర్రెలు, మేకలు షెడ్లు 260 పనులకు సంబంధించిన పనులను గుర్తించి చేపట్టేందుకు గ్రామసభలలో ఆమోదం పొందుతున్నట్లు ఉపాధి హామి ఏపిఓ హేమమాలిని తెలిపారు. పెద్దకోరుకొండి, నారాయణపురం, పాయ్‌పూర్, యజ్ఞనారాయణపురం, లింగాల, కొర్లగూడెం తదితర గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరానికి గాను రూ. 13 కోట్లతో బడ్జెట్‌ను ఆమోదిస్తున్నట్లు వారు వివరించారు. ఈ గ్రామసభలలో ఉపాధి హామి సాంకేతిక అధికారి పుల్లారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి మేట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొంటున్నారు.

## 13వ తేదీ నుంచి చెరుకు క్రషింగ్ ప్రారంభం

*కల్లూరు, నవంబర్ 09, ప్రభాతవార్త*

కల్లూరు కాకతీయ చక్కెర పరిశ్రమలో ఈ నెల 13వ తేదీ నుంచి క్రషింగ్ ప్రారంభిస్తున్నట్లు కాకతీయ షుగర్ పరిశ్రమ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో రవాణా సౌకర్యం, చెరుకు క్రషింగ్ సౌకర్యం, అనుకూల సమయంలో రైతుల ఖాతాలో నగదు జమలు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దూర ప్రాంతం వారికి వాహన సదుపాయం, ఋణ సౌకర్యం లాంటి సౌకర్యాలు, రైతులకు అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు వివరించారు. ఈ సమావేశంలో సివిల్ ఇంజనీర్ రఘునాథ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు భూముల దరఖాస్తు స్వీకరించాలి



*పెనుబల్లి, నవంబర్ 09, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో 2005 సంవత్సరం కన్నా ముందు పోడు కొట్టామని దరఖాస్తు సమయంలో జీవనోపాధి కోసం వలస వెళ్ళామని, ఆ సమయంలో దరఖాస్తు చేయలేదని, మండాలపాడు గ్రామానికి చెందిన మహిళలు బుధవారం పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయానికి సుమారు 100 మంది మహిళలు వచ్చి తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం సమర్పించారు. దరఖాస్తులు స్వీకరించిన తహశీల్దార్ జిల్లా అధికారులకు తెలియజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ళ తాతారావు, ఒరుగంటి అన్నపూర్ణ, గోపమ్మ, ఎడవల్లి రాధ, ఒరుగంటి రాధ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన విద్యార్థులు ఓటర్‌గా నమోదు చేసుకోండి

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*



అర్హులైన విద్యార్డులు ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ దార ప్రసాదు వెల్లడించారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్త ఓటర్‌ల నమోదు అంశం పై విద్యార్ధు లకు అవగాహనా నిర్వహించారు. ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులతో పాటు ప్రజాస్వామ్యం, ఓటు ప్రాధాన్యత తదితర విషయాల పై చెప్పారు. ఓటు నమోదు చేసుకునే విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరై మాధవి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.ఎన్ శాస్త్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్, అధ్యాపకులు, విద్యార్డులు పాల్గొన్నారు.

## ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించిన నామా



*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

ఈ నెల 18,19,20 తేదీలలో హైదరాబాద్ నందు జరుగనున్న ఎక్స్‌పో కార్యక్రమం జయప్రదం చేయాలనిఫోటో,వీడియోగ్రాఫర్‌ల అసోసియేషన్ ముద్రించిన పోస్టర్‌ను బుధవారం టిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నాయకుడు, నామా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. నేటి ఆధునిక సమాజంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటో, వీడియోగ్రాఫర్‌లు తమ శక్తి సామర్ధ్యాలను, నైపుణ్యాలను పెంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపిపి వజ్జా రమ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నలమల వెంకటేశ్వరరావు, ఎస్సై జి.స్రవంతి, ఉన్నం బ్రహ్మయ్య, వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కడియాల శ్రీనివాసరావు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, గొలుసు ఆంజనేయులు, వల్లాల ఉపేందర్, జెర్రిపోతుల సత్యనారాయణ, రామగిరి రవి, కొత్తకొండ వెంకట్, మారగాని పద్మారావు, షేక్.మౌలానా, మాగం వెంకన్న పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 9*

మండల పరిధిలోని నిమ్మగూడెం, అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల బ్యాగ్స్ మారెళ్ల లక్ష్మణరావు మనుమరాలు మారెళ్ల సహస్ర జన్మదినం సందర్భంగా పంపిణీ చేసారు. సహస్ర తన తల్లిదండ్రులు లక్ష్మణ్, రాధికలతో అమెరికాలో ఉంటున్నారు తన పుట్టిన రోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్డులు 42 మందికి స్కూల్ బా ర్యగ్స్ తన తాత మారెళ్ల లక్ష్మణరావు ద్వారా అందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్, గ్రామ సర్పంచ్ మారెళ్ల మమత, పాఠశాల ప్రధానోపాధా ్యయులు పోలూరు వెంకటేశ్వరరావు, ఉపాధా ్యయులు పి అనిల్ కుమార్, గ్రామస్తులు, విద్యార్డుల తల్లిదండ్రులు పాల్గొన్నారు అనంతరం గ్రామస్తుల, దాతల సహకారంతో నిరి ్మంచిన నూతన గదిని మండల విద్యాశాఖాధికారి దామోదర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సరోజిని, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 9*

తల్లాడ మండల అఖిల భారత యాదవ సంఘం కమిటి ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. అద్యక్షులుగా టి సురేష్ యాదవ్, కార్యదర్శిగా మద్దిబోయిన పంపాద్రి యాదవ్, గౌరవ సలహాదారుగా గుమ్మా వలరాజు, గౌరవాధ్యక్షులుగా చల్లా వెంకటేశ్వరరావు, రాసుమంటి పాపారావు, గోరింట వెంకటేశ్వరరావు, కమిటి సభ్యులుగా చెన్ను భాస్కరరావు, మల్లయ ్య, చిర్రా శ్రీను, ఎనిక గణేష్, అల్లడి నాగేశ్వరరావు, నల్లగొర్ల నరసింహారావు, పాముల నరసింహారావు, చల్లా వెంకటకృష్ణ, నర్సింగ్ రవి, మెంతుల గోపాలరావు, దొంతెబోయిన గోవిందరావు, చిర్రా లింగయ్య, రాజబోయిన సైదులు, ముత్యాలరావులను ఎన్నుకున్నారు.

## సక్కుబాయికి పలువురి నివాళి



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 9*

మండల కాంగ్రెస్ నాయకుడు భూక్యా అంజయ్య తల్లి సక్కుబాయి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మండల కా ంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్‌లు పరామర్శించారు. సక్కుబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# అభివృద్ధి పనులకు ఎంపిపి శంకుస్థాపన

*ఖమ్మం రూరల్,నవంబర్ 9 ప్రభాతవార్త:* మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీ పరిధిలోని నాయుడుపేట, జలగంనగర్, పెద్దతండా,సాయి ప్రభాత్‌నగర్, ఇందిరమ్మ కాలనీలలో ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా వేణుగోపాల్ బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానికులతో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం లో కేసీఆర్ నాయకత్వంఒ పల్లెలు అభివృద్ధికి పట్టు కొమ్మలుగా నిలుస్తున్నాయన్నారు. పాలరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి



నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని,ప్రజలు ప్రభుత్వ పనితీరును నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కేసీఆర్, పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దతండా స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, కార్యదర్శి రామకృష్ణ,టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,టీఆర్ఎస్ మండల నాయకులు ముత్యం కృష్ణారావు,వెంపటి రవి,పెద్దతండా టీఆర్ఎస్ నాయకులు బానోత్ మోహన్,చీరాల వీరభద్రం, వెలుగు సుధాకర్,శీలం రవికుమార్,నాశబోయిన కనకయ్య, పోతుల కృష్ణ,మానుకొండ శ్రీను,గంటెల ప్రేమ్‌చంద్,హుస్సేన్,మేకల ఉదయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో విద్వేషాలను రెచ్చగొడుతున్న కేసీఆర్: ప్రేమేందర్‌రెడ్డి

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:* ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలలో విద్వేషాలను రెచ్చగొడుతున్నాడని బిజేపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందరరెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. రాభోయే రోజులలో రాష్ట్రంలో బిజేపి అధికారం లోకి రావడం ఖాయమని, టిఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదని చెప్పారు. ఇటీవల బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పితృవియోగంకు గురైనారు. రవికుమార్ తండ్రిగారైన వెంకటయ్య దశదినకర్మ బుధవారం మూటాపురం గ్రామంలోని స్వగృహం నందు జరిగింది. మృతుడు చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక విలేకరులతో గుజ్జుల మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆర్ఎఫ్‌సిఎల్ రామగుండం ఫర్టిలైజర్స్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమానికి వస్తుంటే కార్మిక సంఘాల పేరుతో అడ్డుకోవాలని చేసే ప్రయత్నాలు మంచివి కావని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వ



రంగసంస్థలను అమ్ముతుందని జరుగుతున్న ప్రఛారంలో వాస్తవం లేదని,రైతును రాజును చేయడమే ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజేపి పార్టీ ధ్యేయమని చెప్పారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎరువుల కొరత లేదని చెప్పారు. లక్షా 60వేలు కోట్లు ఎరువుల సబ్సిడీ ఇచ్చిన ఘనత ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వానిదేనని చెప్పారు. దాదాపు రూ.25వేల కోట్లతో బిజేపి ప్రభుత్వం దేశంలో జాతీయ రహదాలను ఏర్పాటు చేసిందని , కేంద్ర బిజేపి ప్రభుత్వం అనేక రైల్వే ప్రాజెక్టలు ఏర్పాటు చేసిందని,నరేంద్రమోడి ప్రభుత్వం వలన ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. కమ్యునిస్టులు ఏమి సాధించారని మునుగోడు ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో అక్రమ కూటములు ఏర్పాడుతున్నాయని ,బిజేపి ప్రజల పార్టీ అని , కేసిఆర్ అవినీతి ప్రభుత్వాన్ని, కుటుంబ పాలనను వ్యతిరేకించే వారందరు బిజేపిలోకి రావాలని చెప్పారు. కేసిఆర్‌కు వ్యతిరేకంగా బిజేపి చేసే న్యాయ పోరాటం ఆపేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ఇంచార్జ్ కొండ సురేష్, బిజేపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, భద్రాద్రికొత్తగూడెం బిజేపి జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్ని, బిజేపి జిల్లా నాయకులు రుద్రప్రదీప్ , గుత్తా వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు ఎస్‌కే.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు మన్నె రాధాకృష్ణ, భవనాసి దుర్గారావు, మీగడ గోపి, సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు

## సర్పంచ్ నవీన్‌ను పరామర్శించిన ఎంపి నామా

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:* ఇటీవల నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ మాతృవియోగంకు గురైనారు. రాయపూడి నవీన్ మాతృమూర్తి అన్నపూర్ణ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు నేలకొండపల్లి లోని రాయపూడి నవీన్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అలాగే, మృతురాలు చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మాతృవియోగంకు గురైన సర్పంచ్ రాయపూడి నవీన్‌కు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. , సదాశివపురం, మండ్రాజుపల్లి, కొత్తూరు, సుర్దేపల్లి, చెన్నారం గ్రామాలలో ఎంపి నామా నాగేశ్వరరావు పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు నలమల వెంకటేశ్వరరావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జా



రమ్య, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నెల్లూరి భద్రయ్య, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహరావు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, కడియాల నరేష్, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### -పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి వెల్లడి

*నేలకొండపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ధాన్యం కొనుగోళ్ళలో నాణ్యతా ప్రమాణాలు తప్పని సరిగా పాటించాలని పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు ధాన్యం కొనుగోళ్ళ పై వివిద సొసైటీ చైర్మన్‌లు, సిఇవోలకు అవగాహనా సమావేశం నిర్వహిం చారు. డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు మాట్లా డుతూ నాణ్యమైన, పరిశుభ్రమైన ధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా చేయాలని , ఎఫ్‌సిఐ పారామీటర్స్ ప్రకారం తప్పక పాటించాలని



చెప్పారు. ప్రభుత్వం చేపట్టనున్న ధాన్యం కొనుగోళ్ళ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎంపిపి వజ్జా రమ్య, మండల వ్యవసాయ అధికారి ఎస్‌వికే నారాయణరావు, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల పిఏసిఎస్ చైర్మన్‌లు కోటి సైదారెడ్డి, అనంతు కాశయ్య, తన్నీరు సత్యనారాయణ, పగిడిపర్తి శ్రీను, తోట వెంకటరావు, గూడవల్లి రామబ్రహ్మం, ఏఇవో దుర్గా భవాని, వివిద సొసైటీల సిఇవోలు,

### 13న యాదవసంఘం వనభోజనాలు

*నేలకొండపల్లి, ప్రభాతవార్త:* ఈ నెల 13వ తేదీన ఖమ్మంలోని చెరుకూరి గార్డెన్స్ నందు అఖిల భారత యాదవ మహా సభ యాదవకుల బాంధవుల వనభోజనాలు జరపనుందని, ప్రతి యాదవ కుటుంబం తప్పని సరిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య, జిల్లా యాదవ యువజన విభాగం అధ్యక్షుడు చిత్తూరి సింహాద్రియాదవ్ పిలుపు నిచ్చారు. బుధవారం ఇక్కడ ప్రచార నిర్వహించారు. వనభోజన మహోత్సవాల కరపత్రాలను విడుదల చేసారు. యాదవ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.




## ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన



*ఖమ్మం రూరల్,నవంబర్ 9 ప్రభాతవార్త:* 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థిని ఓటు నమోదు చేసుకోవాలని ఖమ్మం రూరల్ తహశీల్దార్ సుమ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మద్దుపల్లిలోని టీఎస్‌డబ్ల్యూఆర్‌డిసి ఖమ్మం కళాశాలలో జరిగిన ఓటరు నమోదు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఓటుకు చాలా ప్రాధాన్యత ఉన్నదని,ఓటు ద్వారా మంచి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఓటు అనే ఆయుధం ప్రజాస్వామ్యంలో ధనిక, పేద అనే తేడా లేకుండా అందరికి ఓటు హక్కు సమానమైందన్నారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్, వైఎస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది తహశీల్దార్ సుమను సన్మానించారు.

## విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు




*తిరుమలాయపాలెం,నవంబర్ 9, ప్రభాతవార్త :* ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని తహశీల్దార్ డి పుల్లయ్య బుధవారం పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానాచార్యులు ఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తహశీల్దార్ డి పుల్లయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ.... 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఓటును ఆధార్‌తో అనుసందానం చేసుకోవాలని సూచించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్టత, ఓటు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్సిపెక్టర్ లహరి, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ పీవో బి రామయ్య, ఎం శ్రీనివాసరావు, చంద్రమౌళి, మురళీకృష్ణ, నరేష్, రామ్మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ

*తిరుమలారుపాలెం, నవంబర్ 9, ప్రభాతవార్త :* ముత్యాల్లాంటి అక్షరాలు మూల్యాంకనం చేసేవారిని ఆకర్షిస్తాయని, తద్వారా అధిక మార్కులు వేసేలా ప్రేరేపిస్తాయని ఎన్ఆర్ఐ పౌండేషన్ జిల్లా ప్రతినిధి కే వీరాచారి బుధవారం పేర్కొన్నారు. కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు చేతిరాతపై (కాలిగ్రఫీ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల చేతిరాతను బోర్డుపై రాయించి లోపాలను సవరింప చేసి మెళకువలను తెలిపారు. చేతిరాత రాసే సమయంలో కూర్చునే విధానాన్ని పెన్ను పట్టుకునే విధానం, కంటికి చేతికి మధ్య వ్యత్యాసాన్ని విద్యార్థులకు వివరించారు. చక్కటి చేతిరాత విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. ప్రతీ విద్యార్థి చేతిరాతను మార్చుకుని భవిష్యత్‌ను బాగుచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓఎస్ యాదయ్య ,వారి వెంట ప్రత్యేక అధికారి కే రమణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్త ఓటర్ల దరఖాస్తుల స్వీకరణ, చేర్పులు, మార్పులపై ప్రత్యేక డ్రైవ్

## -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం,నవంబర్ 9 ప్రభాతవార్త:

కొత్తగా ఓటర్లకు దరఖాస్తుల స్వీకరణ, పాత ఓటర్లకు చేర్పులు, మార్పులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్‌తో కలిసి కలెక్టరేట్ ప్రజ్ఞా సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటర్ల జాబితాను బుధవారం ప్రచురిచండం జరిగిందన్నారు. ఓటర్ల జాబితా అభ్యంతరాలపై నవంబర్ 9 నుంచి డిసెంబర్ 8వరకు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులలైన వారు



ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6 ద్వారా, ఓటర్ల జాబితాలోని పేరు తొలగించడానికి ఫారం 7 ద్వారా, ఓటర్ల జాబితాలో తప్పులను సవరించుటకు ఒక పోలింగ్ కేంద్రం నుంచి రాష్ట్రంలోని మరో పోలింగ్ కేంద్రానికి బదిలీ చేసుకోవడానికి ఫారం 8 ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ 26,27 తేదీలలో ప్రత్యేక క్యాంపులు బీవ్ఓ పరిధిలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ ప్రత్యేక క్యాంపులో పోలింగ్ కేంద్రం అధికారులందరూ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని కలెక్టర్ వివరించారు. ఆయా తేదీలలో ఓటు నమోదు కోసం కొత్త దరఖాస్తులు గాని, ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు గాని, సవరణలు గాని సంబంధిత పోలింగ్ అధికారికి నేరుగా ఇవ్వవచ్చని కలెక్టర్ చెప్పారు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న విద్యార్థులు అందరూ ఓటు నమోదు చేసుకుంటే రానున్న ఎన్నికల వరకు వారికి ఓటు అర్హత వస్తుందని కలెక్టర్ తెఇపారు. ఖమ్మం-341, పాలేరు-289, మధిర-268, వైరా-252, సత్తుపల్లి-289 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. ఓటర్లు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్,ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేల తాళాలు, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి



మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# మినీ పత్తి మార్కెట్ యార్డ్ ఏర్పాట్లుపై పరిశీలన

## వార్త కథనానికి స్పందన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో పత్తి వ్యవసాయం చేస్తున్న రైతులు తమ పంటను అమ్మకోవడానికి



పత్తిమార్కెట్ యార్డ్ లేక సుదూర ప్రాంతాలకు దళారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై పత్తి కొనుగోళ్ళల్లో దళారులదే రాజ్యం అనే శీర్షికన ఈ నెల 3వ తేదీన ప్రభాతవార్తలో వచ్చిన కథనానికి స్పందించి మార్కెట్ కమిటీ ఉన్నతాధికారులు ఆదేశాలతో భద్రాచలం మార్కెట్ కమిటీ అధికారి సురేష్, పలువురు అధికారులు దుమ్ముగూడెం మండలంలో బుధవారం పర్యటించి మినీ పత్తిమార్కెట్‌యార్డ్ ఏర్పాట్లపై సాధ్య అసాధ్యాలను పరిశీలించారు. మండలంలోని లక్ష్మీనగరం గ్రామ సమీపంలో ఉన్న మండల కార్యాలయాల పక్కన మార్కెట్ కమిటీ గోడౌన్ పక్కన ఉన్న స్థలాన్ని పరిశీలించారు. అలాగే సీతారాంపురం గ్రామంలో ఒక ప్రైవేటు స్థలాన్ని కూడా పరిశీలించి పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయుటకు ఈ రెండు స్థలాల వివరాలను ఉన్నతాధికారులకు పంపి స్తామని, అలాగే భద్రాచలంలో ఉన్న పత్తిమార్కెట్ యార్డ్‌ను కూడా పునః రుద్ధరిస్తామని వారు రైతులకు తెలిపారు. మండలంలో పత్తి కొనుగోలులో దళారుల పాత్ర ఎక్కువగా ఉందని, రైతులను వివిధ రకాలుగా మోసాలు చేస్తూ ఆర్ధికంగా నష్టపరుస్తున్నారని, లైసెన్స్ లేని అదికారులను అరికట్టాలని ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు సోయం కామరాజు, మల్లుదొర, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు మార్కెట్ కమిటీ అదికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. పత్తిపంట చేతికి అందివస్తున్న ఈ తరుణంలో మినీ పత్తికొనుగోలు యార్డ్‌ను ఖచ్చితంగా దుమ్ముగూడెం మండలంలో ఏర్పాటు చేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని ఈ సందర్భంగా రైతులకు భద్రాచలం మార్కెట్ యార్డ్ అధికారులు హామీ ఇచ్చారు.

# న్యాయసేవల విస్తృత ప్రచారానికే న్యాయ సేవల ప్రదర్శన



## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు

ఖమ్మం,నవంబర్ 9 ప్రభాతవార్త:

న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ప్రజలకు అందుతున్న ఉచిత న్యాయ సేవల వివరాలను ప్రజలందరికీ తెలియచేసే ఉద్దేశ్యంతో న్యాయ సేవల ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఉదయం న్యాయమూర్తి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవల ప్రదర్శనను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. నవంబర్ 19,1995 నుంచి న్యాయ సేవల అధికరణ చట్టం అమల్లోకి వచ్చిందని, కాబట్టి ప్రతి సంవత్సరం నవంబరన 9న న్యాయ సేవల దినోత్సవం దేశ వ్యాప్తంగా జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్ నిర్వహణ,న్యాయ చైతన్య సదస్సుల ఏర్పాటు వంటి లక్ష్యాలతో ఏర్పాటయిన ఈ సంస్థల విధులు విస్తృతమై ప్రస్తుతం అనేక రకాల న్యాయ సేవలను అందిస్తున్నాయన్నారు. వరకట్నం,భ్రూణ హత్యలు, అవినీతి, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలన్నింటిని కలిపి జాతీయ న్యాయ సేవాధకార సంస్థ పది న్యాయ సేవల పథకాలను రూపొందించిందని, వీటన్నింటి వివరాలను కూడా ప్రదర్శనలో భాగం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ షీటీంలకు సంబంధించిన బ్యానర్లను ప్రదర్శించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్, న్యాయ సేవ సంస్థ సభ్యుడు కడివెండి వేణుగోపాల్, ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం వరకు జరిగిన ప్రదర్శనను ప్రజలు, విద్యా సంస్థ విద్యార్థులు తదితరులు తిలకించారు. కంటి ఆసుపత్రి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మంజూష,విక్రం సింగ్, నితిన్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 12న జరిగే యాదవ, కురుమ వన సమారాధనకు తరలిరండి

## -అతిధులుగా మంత్రులు తలసాని, పువ్వాడ
## -రాజ్యసభ సభ్యులు లింగయ్య, మల్లేశం హాజరు
## -ఎమ్మెల్యేలు మల్లయ్య, భరత్, బాలరాజు రాక
## -డిసిసిబి చైర్మన్ కూరాకుల, పగడాల వెల్లడి

స్తంభాద్రి, నవంబర్ ప్రభాతవార్త:



జిల్లా యాదవ కురుమ వన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 12న శనివారం నిర్వహించ తలపెట్టిన వన సమారాధనకు పెద్ద ఎత్తున తరలిరావాలని డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య యాదవ్, నగర టీఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన ముఖ్య కుల సంఘ పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కార్తీక మాసం సందర్భంగా ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న యాదవ కురుమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. యాదవ, కురుమ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పేర్కొన్నారు. వన సమారాధనకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, యిగ్గే మల్లేశం కురమ, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భరత్ యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్ రానున్నట్లు తెలిపారు. ఈ వన సమారాధనకు యాదవుల ఐక్యతను చాటాలని, ప్రతి ఇంటి నుండి కుటుంబ సమేతంగా ఎలాంటి తారతమ్య బేదాలు లేకుండా హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు కోడి లింగయ్య, కార్పొరేటర్ కూరాకుల వలరాజు, నాయకులు ముక్కుల రాజేష్,మేకల సుగుణారావు, తొట్టి యల్లయయ,గుమ్మ రోశయ్య, మూడుముంతల గంగరాజు,బారి మల్సూరు, దొడ్డా శ్రీను, యర్రబోయిన గోవింద్,పెరుగు వెంకటరమణ,సారిక రాము, ఇమ్మడి గోపాలరావు, కర్రి శ్రీను, మేకల నాగేశ్వరరావు,బొమ్మిడి శ్రీను, బాజిని వీరయ్య,చావలి నాగరాజు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జి పనులను పర్యవేక్షించిన కర్నాటి కృష్ణ

కార్పొరేషన్,నవంబర్ 9 ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్‌బండ్‌పై నిర్మించిన కేబుల్ బ్రిడ్జిని జూన్ 11న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆహ్వానం మేరకు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించి నగర ప్రజలకు అంకితం చేశారు. ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి ఇంజనీరింగ్ నిపుణుల పర్యవేక్షణలో ఈ బ్రిడ్జికి సర్వీసింగ్‌ను బెంగుళూరు నుండి శిక్షణ పొందిన వర్కర్స్ ఖమ్మం వచ్చి నిరంతరం బ్రిడ్జి రక్షణ కోసం అణువణువు పర్యవేక్షిస్తూ పనలు చక్క పరుస్తున్నారు. బుధవారం ఆరుగురు సిబ్బంది



వచ్చి కేబుల్ బ్రిడ్జిని పరిశీలించారని కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు లకారం బ్రిడ్జిని నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, సరిపూడి రమాదేవి, ఆళ్ళ నీరీష, కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.